# జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 270, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -28 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



## విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న

జనం రిపోర్టర్

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


### ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంపై
## ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు



మున్సిపాలిటీల్లోని రైతు కూలీలకూ ఈ పథకాన్ని వర్తింప చేయాలని హైకోర్టు ఆదేశాలు

గ్రామాల్లోని రైతు కూలీలకు ఇచ్చి, మున్సిపాలిటీల్లోని కూలీలకు ఇవ్వడం లేదంటూ పిటిషన్

పిటిషన్‌ను విచారించి సీఎస్‌కు ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు

### మహారాష్ట్రలో కొత్త సిండ్రోమ్ తో ఒకరి మృతి..!
## లక్షణాలపై వైద్యులు ఏంచెబుతున్నారంటే..?




రాష్ట్రంలో ప్రస్తుతం 101 మంది బాధితులు

అందులో 16 మందికి వెంటిలేటర్ పై చికిత్స

రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్నవారికి ముప్పు ఎక్కువ

## హుస్సేన్ సాగర్ లో తగలబడిన 2 బోట్లు..



హైదరాబాద్ : ఇప్పటివరకు ఎప్పుడూ జరగని అనూహ్య దుర్ఘటన హైదరాబాద్ మహానగర నడి బొడ్డున ఉండే హుస్సేన్ సాగర్ లో చోటు చేసుకుంది. ఆదివారం రాత్రి 9 గంటల వేళలో జరిగిన ఒక కార్యక్రమం ఈ ప్రమాదానికి కారణమైంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఒకరు మరణించగా.. మిగతా..2లో

## వక్ఫ్ సవరణ బిల్లుకు జేపీసీ ఆమోదం..
## 14 సవరణలకు కమిటీ ఆమోదం




# స్థిరమైన ప్రభుత్వం వల్ల
# పారిశ్రామికవేత్తల్లో ఆత్మవిశ్వాసం

- విశాఖలో మీడియాతో మాట్లాడిన లోకేశ్
- గత ప్రభుత్వ హయాంలో పారిశ్రామిక రంగం దారుణంగా దెబ్బతిన్నదని వెల్లడి
- ఎన్ని పెట్టుబడులు తెచ్చారో చెప్పాలని డిమాండ్



అమరావతి : ఏపీ మంత్రి నారా లోకేశ్ సాక్షి మీడియాపై పరువునష్టం కేసులో క్రాస్ ఎగ్జామినేషన్ కోసం నేడు విశాఖలో కోర్టుకు హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, వైసీపీ నేతలపై ధ్వజమెత్తారు.

## ఉత్తరాఖండ్‌లో అమల్లోకి ఉమ్మడి పౌరస్మృతి




డెహ్రాడూన్ : బీజేపీ పాలిత రాష్ట్రం ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి సోమవారం నుంచి అమల్లోకి వచ్చింది. దాని లోని విధి విధానాలకు సంబంధించిన పోర్టల్‌ను ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి ఆవిష్కరించారు. ఉమ్మడి పౌరస్మృతి ద్వారా పౌరులందరికీ, సమానమైన హక్కులు, బాధ్యతలు దక్కేలా చూస్తామని ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి వెల్లడించారు. ఈరోజు ఉత్తరాఖండ్‌కే కాకుండా యావత్ దేశానికి చారిత్రాత్మకమైన రోజని, దేశంలో యూసీసీ అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచిందన్నారు. మిగతా..2లో

# రాజ్యాంగంలో అధికార
# విభజన అన్నది స్పష్టంగా ఉంది

- కేంద్రం తెలంగాణకు తీరని అన్యాయం చేస్తోంది
- ఈసారి రెండు తెలుగు రాష్ట్రాలకు కలిపి ఏడు పద్మాలు వచ్చాయి
- పొరుగున ఉన్న ఏపీకి అయిదు పద్మాలు ఇచ్చారు ఓకే
- అందులో ఒకటి తగ్గించి నాలుగు అయినా తెలంగాణాకు ఇవ్వలేకపోయారా...
- దీని వల్ల రాష్ట్రాల అధికారాలు కేంద్రం లాగేసుకుంటోందని ఆయన ఫైర్



హైదరాబాద్ : కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం మీద తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వ సారధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గరం గరం అవుతున్నారు. గణ తంత్ర దినోత్సవ వేళ ఆయన ప్రసంగాలు హాట్ హాట్ గా సాగాయి. కేంద్రం తెలంగాణకు తీరని అన్యాయం చేస్తోంది అని ఆయన ఆరోపిస్తున్నారు మిగతా..2లో

## పాదయాత్ర... రాజకీయాల్లో ఎంబీపీ వంటిది: నారా లోకేశ్



- విశాఖలో కోర్టుకు హాజరైన మంత్రి నారా లోకేశ్
- మీడియా సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు
- రాజకీయాల్లోకి వస్తానని తెలుసు కాబట్టే స్టాన్ ఫోర్డ్ ఎంబీఏ ఎంచుకున్నానని వెల్లడి

## పద్మ అవార్డులు స్థాయి ఉన్నవాళ్లకే ఇస్తాం..



- 'గద్దర్ ఎంత మంది బీజేపీ కార్యకర్తలను కాల్చి చంపించారో తెలియదా..?'
- గద్దర్‌కు పద్మ అవార్డు ఎలా ఇస్తామంటూ ఆయనను అవమానించేలా ఘాటు వ్యాఖ్యలు
- రాష్ట్ర ప్రభుత్వం మంచి పేర్లు పంపితే కేంద్రం పరిశీలిస్తుంది

### ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో ప్రజల అభిప్రాయాలపై సీఎం చంద్రబాబు సమీక్ష



- ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల నుంచి అభిప్రాయసేకరణ
- 10 అంశాల ప్రాతిపదికన ఐవీఆర్ఎస్, వివిధ రూపాల్లు సర్వే
- అవినీతిపైనా సర్వేలో ఫిర్యాదులు

అమరావతి : దావోస్ లో వాణిజ్య పర్యటన ముగించుకుని వచ్చిన సీఎం చంద్రబాబు మళ్లీ పరిపాలనలో నిమగ్నమయ్యారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో ప్రజల అభిప్రాయం ఎలా ఉందన్న దానిపై మిగతా..2లో

### తీసుకొచ్చిన పెట్టుబడులను చూసి
## మనకు అజీర్తి అయిందట...



కాంగ్రెస్ తెచ్చిన పెట్టుబడులు చూసి మనకు కడుపు మంట అంటున్నారని ఆగ్రహం

ఉద్యమం సమయంలో విద్యార్థుల పైకి రేవంత్ రెడ్డి తుపాకీ గురిపెట్టాడన్న కేటీఆర్

రైతు భరోసాపై ఒకే ప్రసంగంలో రేవంత్ రెడ్డి రెండు మాటలు చెప్పారని విమర్శ

## ఏపీని శ్రీలంక పరిస్థితికి తెచ్చారు.. జగన్‌పై సీఎం చంద్రబాబు ఫైర్

### "అప్పులు తెచ్చి జల్సాలు చేశారు.. ఆదాయం ఎలా పెరుగుతుంది...


ఆర్టీజీఎస్‌పై ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు సోమవారం సమీక్ష సమావేశం

వైసీపీ ఆర్థిక విధ్వంసానికి నీతి అయోగ్ నివేదికే నిదర్శనం

2014-2015 నుంచి 2022-2023 వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నీతి ఆయోగ్ సమీక్షించింది

అప్పు చేస్తే తిరిగి చెల్లించే శక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లేదని చెప్పారు

వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాలను తాకట్టు పెట్టింది




అమరావతి: ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించిందని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఏపీ ఆర్థిక పరిస్థితిని నీతి ఆయోగ్ నివేదిక వివరించిందని అన్నారు. నీతి ఆయోగ్ నివేదికలో ఏపీ ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ఆర్థిక విధ్వంసానికి నీతి అయోగ్ నివేదికే నిదర్శనమని చెప్పారు. రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం అందరూ ఆలోచించాలని తెలిపారు. మిగతా..2లో

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంపై
# ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు

హైదరాబాద్ : గ్రామాల్లోని రైతు కూలీలతో పాటు మున్సిపాలిటీల్లోని రైతు కూలీలనూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలోకి తీసుకు రావాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద గ్రామాల్లోని రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇచ్చి, మున్సిపాలిటీల పరిధిలోని రైతు కూలీలకు డబ్బులు ఇవ్వడం లేదంటూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. భూమి లేని రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే రైతు ఆత్మీయ భరోసా కోసం దరఖాస్తులను స్వీకరించింది. గ్రామాల్లోని రైతు కూలీలకు ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని, మున్సిపాలిటీల పరిధిలో ఉన్న రైతు కూలీలకు డబ్బులు ఇవ్వడం లేదని పేర్కొంటూ నారాయణపేటకు చెందిన గవినోళ్ల శ్రీనివాస్ అనే వ్యక్తి ఈ పిటిషన్ వేశారు.రాష్ట్రంలో 129 మున్సిపాలిటీలు ఉన్నాయని, ఈ మున్సిపాలిటీలలో 8 లక్షల మందికి పైగా రైతు కూలీలు ఉన్నారని పిటిషనర్ తరపు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ హైకోర్టుకు తెలిపారు. గ్రామాల్లోని రైతు కూలీలకు ఈ పథకం ఇచ్చి, పట్టణ కూలీలకు ఇవ్వకపోవడం సరికాదన్నారు. రైతు కూలీలు ఎక్కడ ఉన్నా సమానంగా చూడాలన్నారు.

## మహారాష్ట్రలో కొత్త సిండ్రోమ్ తో ఒకరి మృతి..!
# లక్షణాలపై వైద్యులు ఏంచెబుతున్నారంటే..?

న్యూఢిల్లీ : మహారాష్ట్రలో గిలియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్) బాధితుడు ఒకరు చనిపోయారు. మృతికి గల కారణంపై ఇంకా స్పష్టత రానప్పటికీ వైద్యులు మాత్రం జీబీఎస్ కారణంగానే మరణించి ఉంటారని వైద్యులు భావిస్తున్నారు. రాష్ట్రంలో జీబీఎస్ బాధితుల సంఖ్య 101కి చేరింది. వీరిలో 16 మందికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. రాష్ట్రంలో కలకలం సృష్టిస్తున్న ఈ జీబీఎస్ కు సంబంధించి వైద్యులు పలు కీలక విషయాలను వెల్లడించారు. రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్న వారికి జీబీఎస్ ముప్పు ఎక్కువగా ఉంటుందని తెలిపారు. సాధారణంగా శరీరంలోకి ప్రవేశించిన ఇన్ఫెక్షన్ కారక క్రిములతో రోగనిరోధక వ్యవస్థ పోరాడుతుంది. అయితే, జీబీఎస్ లో మాత్రం హానికారక క్రిములకు బదులు నరాలపై దాడి చేస్తుందని, ఇది చాలా అరుదుగా జరుగుతుందని వివరించారు. జీబీఎస్ బారిన పడినవారిలో తిమ్మిర్లు, కండరాలు బలహీనంగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. కలుషితమైన ఆహారం, నీరు తీసుకోవడం వల్ల డయేరియా వస్తుందనే విషయం తెలిసిందే. దీనికి కారణం కలుషిత ఆహారం ద్వారా శరీరంలోకి చేరే కాంపిలో బ్యాక్టర్ జెజునీ బ్యాక్టీరియా అని నిపుణులు చెబుతున్నారు. తాజా జీబీఎస్ కేసులకు కూడా ఇదే బ్యాక్టీరియా కారణమని వైద్యనిపుణులు అనుమానిస్తున్నారు. ఈ ఇన్ఫెక్షన్ విషయంలో శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ చేసే పొరపాటే జీబీఎస్ కు దారితీస్తుందని, ప్రతీ వెయ్యి మందిలో కేవలం ఒకరికి మాత్రమే ఈ పరిస్థితి ఎదురవుతుందని తెలిపారు. ఈ సిండ్రోమ్ బాధితులలో డయేరియా, పొత్తికడుపు నొప్పి, జ్వరం, వాంతులు తదితర లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు.

అంటువ్యాధి కాదు..

జీబీఎస్ అంటువ్యాధి కాదని, ఒకరి నుంచి మరొకరికి సోకదని వైద్యులు స్పష్టం చేశారు. జీబీఎస్ బాధితులకు సరైన చికిత్స అందిస్తే కోలుకుంటారని ధైర్యం చెప్పారు. సుమారు 80 శాతం మంది బాధితులు చికిత్స తర్వాత ఆరు నెలల్లో పూర్తిగా కోలుకుంటారని తెలిపారు. కొందరిలో మాత్రం ఏడాది వరకూ ప్రభావం కనిపిస్తుందని చెప్పారు. అయితే, చికిత్స చాలా ఖరీదైందని అధికారులు తెలిపారు. చికిత్సలో భాగంగా రోగికి ఇచ్చే ఇమ్యునోగ్లోబిన్ ఇంజెక్షన్ ధర ఒక్కొక్కటి వేలల్లో ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో జీబీఎస్ బాధితులకు ఉచిత వైద్యం అందిస్తామని మహారాష్ట్ర ఆర్థిక మంత్రి అజిత్ పవార్ వెల్లడించారు.

# హుస్సేన్ సాగర్ లో తగలబడిన 2 బోట్లు..

మొదటి పేజి తరువాయి

మరో నలుగురు గాయాలపాలైనట్లుగా తెలుస్తోంది. ఇంతకూ సాగర్ లో అగ్నిప్రమాదం జరగటం ఏమిటి? రెండు బోట్లు తగలబడిపోవటం ఏమిటి? అన్న అంశంలోకి వెళితే.. / మహా హారతి పేరుతో బీజేపీ నిర్వహిస్తున్న కార్యక్రమం ఈ ప్రమాదానికి కారణమైంది. హుస్సేన్ సాగర్ కు హారతి సందర్భంగా హుస్సేన్ సాగర్ మధ్యలో రెండు బోట్లలో భారీ బాణసంచాను పేల్చే కార్యక్రమాన్ని చేపట్టారు. ఉత్సాహభరితంగా టపాసుల్ని కాలుస్తున్న వేళ.. నిప్పు రవ్వలు బోటులోని క్రాకర్స్ మీద పడటంతో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. తెలంగాణరాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మలు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసిన తర్వాత అక్కడి నుంచి వారు వెళ్లిన తర్వాత ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఒక జెట్టీలో బాణసంచాను ఉంచి.. వాటిని పేల్చేందుకు ఐదుగురు సహాయకులు అందులో ఎక్కారు. ఈ జెట్టీని మరో రోబోటుకు కట్టి సాగర్ లోకి తీసుకెళ్లి బాణసంచాను పేల్చటం మొదలు పెట్టారు. రాకెట్ పైకి విసిరే క్రమంలో అది అక్కడే ఉన్న బాణసంచాపై పడి పేలటంతో మంటలు చెలరేగాయి. గణపతి అనే వ్యక్తి వందశాతం కాలినట్లుగా తెలుస్తోంది. అపస్మారక స్థితిలో చేరిన ఆయన్ను సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రికి తరలించారు. మరో నలుగురికి గాయాలు కాగా.. వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనలో రెండు బోట్లు పూర్తిగా కాలిపోయాయి. ఈ ఘటన జరిగిన విషయాన్ని తెలుసుకున్నంతనే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి క్షతగాత్రులను పరామర్శించారు. హుస్సేన్ సాగర్ మధ్యలో ఈ ఘటన చోటు చేసుకోవటంతో పెను ప్రమాదం తప్పినట్లైంది.

# ఉత్తరాఖండ్‌లో అమల్లోకి ఉమ్మడి పౌరస్మృతి

మొదటి పేజి తరువాయి

ఉమ్మడి పౌరస్మృతి అమలుతో నిజమైన మహిళా సాధికారత కనిపిస్తుందని పేర్కొన్నారు. వారి హక్కులను కాలరాసే బాల్యవివాహాలు , ట్రిపుల్ తలాక్ , విడాకులు, ఆస్తుల వారసత్వం, బహుభార్యత్వం వంటి దురాచారాలను పూర్తిగా రూపుమాపడానికి యాసీసీ తోడ్పడుతుందని ధామి తెలిపారు. ఉమ్మడి పౌరస్మృతి ఏ మతానికి వర్గానికి వ్యతిరేకం కాదనే విషయాన్ని స్పష్టం చేయాలనుకుంటున్నట్లు వివరించారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 342 కింద పేర్కొన్న పలు షెడ్యూల్డ్ తెగలను దీని నుంచి దూరంగా ఉంచామని, తద్వారా ఆ తెగలు వారి హక్కులను పరిరక్షించుకోవచ్చని అన్నారు.

యుసిసి లోని కీలక అంశాలు

వివాహం, విడాకులు, ఆస్తుల వారసత్వం, ఆస్తి వీలునామాల రూపకల్పన, వంటి అంశాల్లో లింగ సమానత్వాన్ని సాధించేలా ఉంటుంది. మతాలతో సంబంధం లేకుండా ఉత్తరాఖండ్‌లో లింగ సమానత్వాన్ని సాధించేందుకు దోహదం చేయనుంది.సహ జీవన సంబంధాలను క్రమబద్ధీకరించే నిబంధనలను యూసీసీలో పొందుపరిచారు. సహజీవనం చేస్తున్నవారు ఇకపై రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందే. ఇందుకోసం ప్రభుత్వం తరఫున ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. సైనికులు, వాయుసేనలో పని చేస్తున్నవారు, యుద్ధంలో నిమగ్నమై ఉన్నవారు, నౌకాదళంలో ఉన్నవారి కోసం ప్రివిలేజ్డ్ విల్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. వారు అత్యవసర పరిస్థితుల్లో ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని వీలునామాను వేగంగా, సులభంగా తయారు చేయించవచ్చు. అన్ని మతాలకు చెందిన స్త్రీ పురుషులకు కనీసం వివాహ వయస్సు ఒకేలా ఉంటుంది. అన్ని మతాల్లో బహుభార్యత్వాన్ని నిషేధించారు. హలాల్ విధానంపై నిషేధం విధించారు.


## వక్ఫ్ సవరణ బిల్లుకు జేపీసీ ఆమోదం..
# 14 సవరణలకు కమిటీ ఆమోదం




న్యూఢిల్లీ : వక్ఫ్ బోర్డ్ అధికారాలకు కోత పెడుతూ మోదీ సర్కార్ తీసుకొచ్చిన 'వక్ఫ్ సవరణ బిల్లు'కు ఆమోదం లభించింది. ఈ బిల్లు పరిశీలన కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇవాళ సమావేశమైన పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది. అధికార బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సభ్యులు ప్రతిపాదించిన మొత్తం 14 సవరణలను జేపీసీ ఆమోదించింది. విపక్షాలు సూచించిన మార్పులు తిరస్కరణకు గురయ్యాయి. కాగా, వక్ఫ్ సవరణ బిల్లుకు పరిశీలన కోసం ఏర్పాటు చేసిన ప్యానెల్‌కు బీజేపీ ఎంపీ జగదాంబి పాల్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఆయన సమక్షంలో జేపీసీ కమిటీ ఇవాళ సమావేశమైంది. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించినట్లు ప్యానెల్ చైర్మన్ జగదాంబిక పాల్ వెల్లడించారు. ఈ సవరణలు చట్టాన్ని మరింత శక్తివంతంగా మారుస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, ఈ 14 ప్రతిపాదనల ఆమోదానికి సంబంధించి జనవరి 29న ఓటింగ్ జరగనుంది. జనవరి 31న తుది నివేదిక లోక్‌సభకు అందజేయనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కాగా, ఈనెల 24న జరిగిన వక్ఫ్ ప్యానల్ సమావేశం రసాభాసగా సాగిన విషయం తెలిసిందే. జేపీసీ చైర్మన్ జగదంబికా పాల్ ప్రొసీడింగ్స్ ద్వారా తమపై ఒత్తిడి తీసుకువస్తూ ఇష్టారీతిగా అజెండాను మార్చేస్తున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు నిరసన తెలియజేయడంతో సమావేశానికి హాజరైన 10 మంది ప్రతిపక్ష సభ్యులను ఒకరోజు పాటు సస్పెండ్ చేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. ప్రొసీడింగ్స్‌ని ఓ ప్రహసనంగా మార్చేసిన చైర్మన్ జగదంబికా పాల్ ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవహరిస్తున్నారని ప్రతిపక్ష సభ్యులు జేపీసీ సమావేశంలో ఆరోపించారు. ఈ ఆరోపణలను ఖండించిన చైర్మన్ సమావేశాన్ని అడ్డుకోవడానికే సభ్యులు ఈ విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

# ఏపీని శ్రీలంక పరిస్థితికి తెచ్చారు.. జగన్‌పై సీఎం చంద్రబాబు ఫైర్

మొదటి పేజి తరువాయి




ఆరోగ్యం, ఆర్థిక అంశాల్లో ఏపీలో ఉన్న పరిస్థితిని నీతి ఆయోగ్ వెల్లడించింది. ఈ నివేదికపై సీఎం చంద్రబాబు స్పందించారు. నాయకుల సమర్థత ఆధారంగా ఆ రాష్ట్ర ప్రజల భవిష్యత్ ఆధారపడి ఉంటుందని అన్నారు. నాయకుల అసమర్థత, తెలియని తనంతో రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారుతుందని సీఎం చంద్రబాబు చెప్పారు.

వైసీపీ హయాంలో ప్రభుత్వ కార్యాలయాల తాకట్టు..

నీతి ఆయోగ్ ఇచ్చిన నివేదిక ఏపీ ఆర్థిక పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందనేది వివరించిందని అన్నారు. 2014-2015 నుంచి 2022-2023 వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నీతి ఆయోగ్ సమీక్షించిందని అన్నారు. ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్‌లో ఏపీ చివరిలో ఉందని నీతి ఆయాగ్ చెప్పిందని గుర్తుచేశారు. ఏపీకి కనీసం అప్పు తీసుకునే అర్హత కూడా లేకుండా గత జగన్ ప్రభుత్వం చేసిందని మండిపడ్డారు. కనీసం చేసిన అప్పులకు వడ్డీలు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అభివృద్ధి పనులపై ఎక్కువ నిధులు ఖర్చు చేయాలని చెప్పారు. అప్పులు చేసి పనులు చేస్తే ఇబ్బందులు పెరుగుతాయన్నారు. అప్పు చేస్తే తిరిగి చెల్లించే శక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లేదని చెప్పారు. పన్నులు పెరుగుతాయి, అప్పులు చేయాల్సి వస్తోందని అన్నారు. అందుకే వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాలను తాకట్టు పెట్టిందని ఆరోపించారు. గత ఐదేళ్లలో వచ్చిన ఆదాయం ఏం చేశారో తెలియదని సీఎం చంద్రబాబు అన్నారు.

సంపద సృష్టించాలి..

"ఆర్థిక పరిస్థితి చూసి.. ఆ రాష్ట్ర పరిస్థితి చెప్పగలం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంటేనే సంక్షేమం, అభివృద్ధి. ఏ రాష్ట్రమైనా బాగుపడాలంటే సంపద సృష్టించాలి. ఆదాయం పెంచి.. సంక్షేమానికి డబ్బు కేటాయించాలి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోతే.. ప్రజలకు ఇబ్బందులు తప్పవు. వైసీపీ పాలనలో వృద్ధి రేటు సగానికి పైగా పడిపోయింది. నేను గతంలో చెప్పిన విషయాలను ఇప్పుడు నీతి ఆయోగ్ ధ్రువీకరించింది. వెంటిలేటర్‌పై ఉండే ప్రభుత్వాన్ని వెంటిలేటర్ తేసేశాం. కానీ పరిగెత్తే పరిస్థితి లేదు. ఆదాయం పెరగాలి..అందుకనుగుణంగా పనిచేస్తున్నాం. డేట్ రీ షెడ్యూల్‌కు వెళ్తున్నాం. ఇప్పుడు అప్పులు ఇచ్చే పరిస్థితి లేదు. ఆదాయం , తలసరి ఆదాయం పెరగాలి. కానీ తలసరి అప్పు పెరిగింది. వైసీపీ ప్రభుత్వం చేసిన దుర్మార్గం ఇది. నేను మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశాను. కానీ ఈసారి పరిస్థితి ఎప్పుడు లేదు. ప్రజలు అందరికీ చెబుతున్నా...కొంత ఆలస్యం అయింది...అందరు అర్థం చేసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం. ఆదుకోబట్టి కొంతవరకు నిలబడ్డాం. 2019లో టీడీపీ గెలిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదు. నేను ఢిల్లీ వెళ్తే చాలామంది అధికారులు మీరు ఆర్థికంగా నిలవడగలుగుతారా? అని అడిగారు. దీనిని రివైవ్ చేస్తాం.. త్వరలోనే గాడిలో పెడతాం." అని సీఎం చంద్రబాబు తెలిపారు.

అప్పు తెచ్చి వడ్డీలు కట్టారు..

"అప్పులు తెచ్చి జల్సాలు చేశారు.. ఆదాయం ఎలా పెరుగుతుంది. గత ఐదేళ్లలో వచ్చిన ఆదాయం ఏం చేశారో తెలియదు. మంచి రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి పడేశారు. ఏపీని అప్పుల ఊబిలోకి నెట్టేశారు. తెచ్చిన అప్పులో కనీసం 50శాతం క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌కు పెట్టాలి. వైసీపీ హయాంలో అప్పు తెచ్చి వడ్డీలు కట్టారు. గత ఐదేళ్లలో కమిటెడ్ ఎక్స్‌పెండీచర్ 11.6శాతానికి చేరింది. స్టేట్ ఓన్ రివెన్యూ గ్రోత్ రేట్ పడిపోతూ వస్తోంది. అప్పు తీర్చలేని పరిస్థితికి తెచ్చారు. ఏపీని శ్రీలంక చేస్తున్నారని అప్పుడే చెప్పాను" అని సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

టెక్నాలజీతో మెరుగ్గా ప్రభుత్వ సేవలు: చంద్రబాబు

ఆర్టీజీఎస్‌పై ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటిలో ఏఐ ప్రొఫెషనల్ ఉండాలని చెప్పారు. ఏఐను కూటమి ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సహిస్తోందని అన్నారు. టెక్నాలజీతో మెరుగ్గా ప్రభుత్వ సేవలు అందిస్తుందన్నారు. ఆర్టీజీఎస్‌తో అన్ని శాఖల డేటా అనుసంధానం చేస్తామని వివరించారు. త్వరలో వాట్సాప్ గవర్నెన్స్ ప్రవేశపెడతామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

# పద్మ అవార్డులు స్థాయి ఉన్నవాళ్లకే ఇస్తాం..

హైదరాబాద్ : : ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డుల విషయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అడ్డదిడ్డంగా మాట్లాడారు. గద్దర్‌కు పద్మ అవార్డు ఎలా ఇస్తామంటూ ఆయనను అవమానించేలా ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'పద్మ' అవార్డుల కోసం జాబితాను పంపేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి పంపాలని, గద్దర్‌కు ఎట్లా పద్మ అవార్డు ఇస్తామని ఆయన ప్రశ్నించారు. 'గద్దర్ ఎంత మంది బీజేపీ కార్యకర్తలను కాల్చి చంపించారో తెలియదా..?' అని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్య బద్ధంగా ఆందోళన చేసిన వందల మంది బీజేపీ కార్యకర్తలను నక్సలైట్లతో కలిసి హత్య చేయించిన వ్యక్తి గద్దర్ అని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తోందని, తెలంగాణ సెంటిమెంట్‌తో ఎవరు లాభపడ్డారో.. ఎవరు బలైపోయారో ప్రజలందరికీ అర్థమైందని అన్నారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన పద్మ అవార్డుల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తాము గోరటి వెంకన్న, గద్దర్, జయధీర్ తిరుమలరావు, చుక్కా రామయ్య, అందెశ్రీ పేర్లు సిఫార్సు చేసినా కేంద్రం పట్టించుకోలేదని రేవంత్ విమర్శించారు. ఏపీకి 5 అవార్డులు ఇచ్చారని, తెలంగాణకు నాలుగైనా ఇవ్వాల్సిందని అన్నారు. పద్మ అవార్డుల విషయంలో చూపిన వివక్షపై కేంద్రానికి లేఖ రాస్తానని సీఎం అన్నారు. సీఎం వ్యాఖ్యలపై తాజాగా బండి సంజయ్ ఈ హాట్ కామెంట్స్ చేశారు. పద్మ అవార్డులు అర్హులకే వచ్చాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మంచి పేర్లు పంపితే కేంద్రం పరిశీలిస్తుందని, ఏ పేరు పడితే ఆ పేరు పంపితే పద్మ అవార్డులు ఇవ్వరని సంజయ్ అన్నారు. 'గద్దర్‌కి పద్మ అవార్డు ఎలా ఇస్తాం..? ఆయన భావజాలం ఏంటి..? బరాబర్ గద్దర్‌కు ఇవ్వం. ఎందరో బీజేపీ నేతలను చంపిన వ్యక్తుల్లో గద్దర్ ఒకరు. పద్మ అవార్డులు స్థాయి ఉన్న వారికే ఇస్తాం. బీజేపీ కార్యకర్తలను, పోలీసులను చంపిన వారికి అవార్డులు ఎలా ఇస్తాం..? అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

# పాదయాత్ర... రాజకీయాల్లో ఎంబీఏ వంటిది: నారా లోకేశ్

అమరావతి : ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సాక్షి పత్రికపై పరువు నష్టం కేసులో ఇవాళ విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో క్రాస్ ఎగ్జామినేషన్ కు హాజరయ్యారు. వ్యక్తిగత కారణాలతో సాక్షి తరపు న్యాయవాది కోర్టుకు హాజరుకాకపోవడంతో విచారణ ఫిబ్రవరి 28కి వాయిదా పడింది. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటా

నేను స్టాన్ ఫోర్డ్ యూనవర్సిటీలో ఎంబీయే చేశాను. స్టాన్ ఫోర్డ్ ఎంబీయే ఎందుకు? అనే ప్రశ్న ఉంటుంది. ప్రైవేటు రంగం నుంచి ఏదో ఒక సమయంలో రాజకీయాల్లోకి వస్తాను, అందుకే స్టాన్ ఫోర్డ్ ఎంబీయే ఎంచుకున్నాను. ఆ తర్వాత నాకు అర్థం అయింది ఏంటంటే... స్టాన్ ఫోర్డ్ ఎంబీయే బిజినెస్ కు మంచిదన్న విషయాన్ని గుర్తించాను. ఇక, పాదయాత్ర అనేది రాజకీయం కోసం. పాదయాత్రను రాజకీయాల్లో ఎంబీఏ వంటిదని చెప్పుకోవచ్చు. పాదయాత్రలో ప్రజలకు దగ్గరంగా ఉంటాం. నేను ఆ విధంగానే యువగళం పాదయాత్ర చేసి ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకున్నాను. ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నాం. యువగళం పాదయాత్రలో ఇచ్చిన ఒక్కో హామీని నిలబెట్టుకుంటున్నాం. ఇచ్చిన ప్రతిహామీ నిలబెట్టుకుంటాం. యువగళం పాదయాత్ర తర్వాత నిరంతరం ప్రజల్లో ఉండాలనేది నా కోరిక. అందుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నా. వారి సమస్యలు పరిష్కరిస్తున్నాం.

చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

తల్లి, చెల్లిపైనే జగన్ రెడ్డికి నమ్మకం లేదు. ఇక పార్టీలో ఉన్న నాయకులకు ఏం నమ్మకం ఉంటుంది? డబ్బుల కోసం పార్టీనే అమ్మేస్తారు. అది నిజం అవుతోంది. వైసీపీలో ఒక్కొక్కరు రాజీనామా చేస్తున్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన నేతలు, అధికారులను వదిలిపెట్టేదిలేదు. దర్యాప్తు జరుగుతోంది. జరగనివ్వండి, త్వరలోనే అన్ని బయటకు వస్తాయని భావిస్తున్నా. కాకినాడ పోర్టును అడ్డగోలుగా, తుపాకీ పెట్టి లాక్కున్నారు. రూపాయిని ఆరు పైసలు పెట్టి విజయసాయిరెడ్డి కొట్టేశారు. కేసు పెట్టడం జరిగింది. ఈడీ కూడా విచారిస్తోంది. విశాఖలో భూకబ్జాలపైనా చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వ అక్రమాలపై ఒకేసారి దర్యాప్తు చేస్తే లా అండ్ ఆర్డర్ కు ఇక పోలీసులు ఉండరు. గాలి కూడా అమ్మేశారు. విచారణ పకడ్బందీగా చేయాల్సి ఉంది. ఒక్కొక్కటిగా చేస్తున్నాం. ఇది కక్షసాధింపు కాదు... అని లోకేశ్ స్పష్టం చేశారు.

## ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో
# ప్రజల అభిప్రాయాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

మొదటి పేజి తరువాయి



తాజాగా సమీక్ష నిర్వహించారు. లబ్ధిదారుల నుంచి సేకరించిన వివరాల మేరకు ఆయా శాఖల పనితీరుపై ఈ సమీక్షలో చర్చించారు. 10 అంశాలను ప్రాతిపదికగా తీసుకుని ఐవీఆర్ఎస్, వివిధ రూపాల్లో అభిప్రాయాలు సేకరించారు. సామాజిక పెన్షన్లు, దీపం పథకం, అన్న క్యాంటీన్, ఉచిత ఇసుక సరఫరా, ధాన్యం సేకరణ, ఆసుపత్రులు, దేవాలయాల్లో సేవలపై వివిధ రూపాల్లో సేకరించిన సమాచారాన్ని నేటి సమావేశంలో సమీక్షించారు. పెన్షన్ల పంపిణీపై 90.2 శాతం మంది లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేసినట్టు ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా గుర్తించారు. ధాన్యం సేకరణలో 89.92 శాతం మంది రైతులు సంతృప్తి చెందినట్టు వెల్లడైంది. దేవాలయాల్లో దర్శనాలపై 70 శాతం మంది భక్తులు సంతృప్తి వ్యక్తం చేయగా... ఆసుపత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది సేవలపై 35 శాతం ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేసినట్టు గుర్తించారు. ఇక... వివిధ పథకాల్లో ఉద్యోగుల నిర్లక్ష్యం, అవినీతిపై సర్వేల్లో ఫిర్యాదులు వచ్చాయి.

## తీసుకొచ్చిన పెట్టుబడులను చూసి మనకు అజీర్తి అయిందట...

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఏర్పాటు చేసిన హోర్డింగ్ చూసి నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'పెట్టుబడులను చూసి కడుపు మంటా? వాడండి ఈనో' అంటూ ఇటీవల ఓ హోర్డింగ్‌ను ఏర్పాటు చేశారు. దీనిపై కేటీఆర్ స్పందించారు. ఈ సిపాయిలు (కాంగ్రెస్ ప్రభుత్వం) తీసుకొచ్చిన పెట్టుబడులను చూసి మనకు అజీర్తి అయిందట... మనం ఈనో తాగాలట అంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ క్యాలెండర్ ఆవిష్కరణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులకు వ్యతిరేకంగా ఉన్నాడని విమర్శించారు. ఏకంగా విద్యార్థుల పైకి తుపాకీ గురిపెట్టాడని ఆరోపించారు. తొమ్మిది నెలల పాటు ఓ తల్లి బిడ్డను ఎలా తన కడుపులో మోస్తుందో... అలాంటి ఇబ్బందులను బీఆర్ఎస్ ఉద్యమం సమయంలో పడిందన్నారు. 14 ఏళ్ల పాటు కేసులు ఎదుర్కొని, లాఠీ దెబ్బలు తిని, ఎన్నో అవమానాలు భరించి తెలంగాణను సాధించిందన్నారు. కానీ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమిటో చెప్పాలని నిలదీశారు. రేవంత్ రెడ్డి పెట్టుబడులు తెస్తే అందరికంటే ఎక్కువగా సంతోషిస్తామన్నారు. రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు అని గప్పాలు కొట్టడం సరికాదన్నారు. 2024లోనూ పెట్టుబడులు తెచ్చామంటూ ఇలాగే చెప్పారని, కానీ ప్రజలకు మీ మీద అనుమానాలు ఉన్నాయన్నారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉంటుందో... కాంగ్రెస్ పార్టీ 420 హామీల్లో వాస్తవం కూడా అంతే ఉంటుందన్నారు. ప్రజల సొమ్ముతో హోర్డింగ్స్ పెడుతున్నారని ఆరోపించారు. అందులో మా బొమ్మలతో మీకేం పని... మీ బొమ్మలు పెట్టుకోండని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతనైతే వారు చెప్పిన పెట్టుబడులు ఎప్పుడు వస్తాయో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన పని కంటే... ఎక్కువ పని చేస్తే రేవంత్ రెడ్డికి సన్మానం చేస్తామన్నారు. కొడంగల్?లో ఒకే ప్రసంగంలో రైతు భరోసాపై సీఎం రేవంత్ రెడ్డి రెండు మాటలు మాట్లాడారన్నారు. అపరిచితుడు సినిమాలో రాము, రెమోలా రేవంత్ రెడ్డి తీరు ఉందని ఎద్దేవా చేశారు. రైతు భరోసా డబ్బులు రేపు తెల్లారేసరికి పడతాయని మొదట చెప్పారని, ఆ తర్వాత కాసేపటికే ఈ నెల 31 అని మాట మార్చాడన్నారు. కాంగ్రెస్ నేతల మాటలకు గ్యారెంటీ లేదన్నారు. ఓట్ల కోసమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అంటున్నారని ఆరోపించారు.

## స్థిరమైన ప్రభుత్వం వల్ల
# పారిశ్రామికవేత్తల్లో ఆత్మవిశ్వాసం

మొదటి పేజి తరువాయి

"మహారాష్ట్రలో స్థిరమైన ప్రభుత

## రాష్ట్ర అవినీతి నిరోధక విభాగం

### రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా అన్నంగి వేణుగోపాల్ నియామకం




గుంటూరు(జనం రిపోర్టర్ ): రాష్ట్ర అవినీతి నిరోధక విభాగం స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా గుంటూరు పట్టణానికి చెందిన అన్నంగి వేణుగోపాల్ ను నియమిస్తూ నియామక ఉత్తర్వులను రాష్ట్ర అధ్యక్షుడు అందజేశారు. ఆదివారం తిరుపతిలో జరిగిన ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ హైకోర్టు న్యాయవాది మదిరే రంగసాయి రెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలోని ఎనిమిది విభాగాలలో అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను నియమించారు. ఈ సందర్భంగా అవినీతి నిరోధక విభాగానికి గుంటూరుకు చెందిన అన్నంగి వేణుగోపాల్ ను నియమిస్తూ నియామక పత్రాలను ఆయన అందచేశారు. అదే విధంగా ఆయా శాఖలకు సంబంధించి కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. వీరి పదవీకాలం రెండు సంవత్సరముల పాటు కొనసాగుతుందని ఆయన దృవీకరించారు. రాష్ట్ర పరిధిలో జరుగుతున్న అవినీతి కార్యకలాపాలపై అవినీతికి పాల్పడుతున్న అధికారులపై ప్రత్యేక నిఘా ను ఏర్పాటు చేస్తామన్నారు. అవినీతి నిరోధక విభాగం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులైన అన్నంగి వేణుగోపాల్ మాట్లాడుతూ ఇంతటి బాధ్యతలను తనపై నమ్మకంతో అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మదిరే రంగ సాయి రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర పరిధిలో అవినీతిని నిర్మూలించేందుకు శాయ శక్తుల కృషి చేస్తానని వేణుగోపాల్ పేర్కొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):కృష్ణ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జ్యోతి రావు ఫూలే బీసీ సంఘం కృష్ణ మండల అధ్యక్షులు రాయచూర్ రాజు ఆధ్వర్యంలో కృష్ణ మండల తహసీల్దార్ వెంకటేష్ సార్ గారికి సన్మానం చేసి, వారి చేతుల మీదుగా మహాత్మ జ్యోతిరావు ఫూలే బీసీ సంఘం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహాత్మ జ్యోతిరావు ఫూలే వ్యవస్థాపకులు వాకిటి అంజనేయులు ముదిరాజ్ కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీలందరూ ఐక్యమై, మనం పొందాల్సిన రాజ్యాధికార ఫలాలు అందరికీ దక్కాలని కాంక్షతో , బీసీలలో చైతన్యం తేవడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రయత్నం చేస్తున్నాము, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో బీసీలకు రిజర్వేషన్ కేటాయించిన తర్వాతే లోకల్ ఎలక్షన్ నిర్వహించాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మార్చి 31వరకు మఖ్తల్ అసెంబ్లీ కమిటీ, 07 మండల కమిటీలు, 28సెక్టర్ కమిటీలు లో ఎస్సీలు బీసీలు ఎస్టీలు మైనార్టీలు అగ్రవాల్ నిరుపేదలు అన్ని రాజకీయ పార్టీలో ఉన్న నాయకులు అందరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక లోకపల్లి భీమేష్ విభజన విభాగం రాష్ట్ర కార్యదర్శి. జ్యోతి రావు ఫూలే బీసీ సంఘం గూడెబల్లూర్ అధ్యక్షులు బి దేవప్ప, జెకరియా గుడేబల్లూర్ ఉపాధ్యక్షులు, టి రాజప్ప, సి.వెంకటేష్, హిందూపూర్ కురేమెన్ మహేష్ పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సహాయం అందజేత




రేపల్లె(జనం రిపోర్టర్ ):నిజాంపట్నం పంచాయతీ హార్బర్ లోనే ఆదివారం రాత్రి షార్ట్ సర్క్యూట్ వలన జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు పూరీలు కాలిపోగా అందులో ఉన్న సామాగ్రి మరియు బంగారపునగలు, నగదు, పూర్తిగా కాలిపోయి కట్టుబట్టలతో కుటుంబ సభ్యులు బైటబడ్డారు. విషయం తెలుసుకున్న జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య సోమవారం సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు శివప్రసాద్, దృష్టికి తీసుకు వెళ్లి ప్రభుత్వం నుండి వచ్చే పరిహారం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మూడు కుటుంబాల వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట టిడిపి నాయకులు నాయుడు గోపి, పీత సాయిబాబు, లంకె మీరయ్య, ఖాదర్ బాబు, కేసన్న మోహనరావు, తదితరులు ఉన్నారు.

## అగ్ని బాధితులకు ఆర్థిక సహాయం



రేపల్లె (జనం రిపోర్టర్ ): హార్బర్లో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయిన గృహాల కుటుంబ బాధితులకులి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మరియు శివప్రసాద్ ఆదేశాల మేరకులిలి సోమవారం ఒక్కోకుటుంబానికి 10 వేల రూపాయలలిఆర్థిక సహాయం మరియు ప్రభుత్వం నుండి వచ్చిన బియ్యం, కందిపప్పు , పంచదార,బాధితులకు అందించిన తాసిల్దార్ షాకీర్ పాషా మరియు నవ్యాంధ్ర బోటు యూనియన్లి అధ్యక్షులు, అగ్నికుల క్షత్రియ రాష్ట్రకార్పొరేషన్ డైరెక్టర్లి, బొమ్మిడి రామకృష్ణ బాధితులకు అందజేశారులి వారి వెంట బోటు యూనియన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నరసింహమూర్తి నాయుడు, ఫైబర్ బోట్ అసోసియేషన్ అధ్యక్షుడు నాయుడు గోపి, ఇమ్రాన్ ఖాన్, కన్నా మీరయ్య, నాగరాజు (సిద్ధాంతి), ఆర్ ఐ అన్యాశ్రీ, విఆర్ఓ స్వాతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం గ్రీవెన్స్ కు 4 అర్జీలు



రేపల్లె (జనం రిపోర్టర్ ): రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం రేపల్లె నందు సోమవారం రెవెన్యూ డివిజనల్ అధికారి వారి అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగినది .సదరు కార్యక్రమమునకు వచ్చిన 4ఫిర్యాదు వివరములు 1. రేపల్లె మండలం పోటు మెరక గ్రామ వాస్తవ్యులు అయిన ముత్తిరెడ్డి గురునాథరావు అనువారు పోటు మెరక సర్వే నెంబర్ 374 – 2%ూ% సెంట్లు భూమి తనకు లేదని కావున సదరు భూమిని వారి ఖాతా నుండి తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 2. రేపల్లె మున్సిపాలిటీ నుండి ఆలూరి తిరుపతి కుమార్ అనువారు వారికి గల ఇంటి స్థలమును సర్వే చేసి సర్వే సర్టిఫికెట్ మంజూరు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 3. భట్టిప్రోలు మండలం పెదలంక గ్రామ కాపరస్తులు అయిన నన్నే పాముల నాగేశ్వరరావు అనువారు స్మశానం కొరకు భూమిని మంజూరు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 4. నిజాంపట్నం మండలం అడవులదీవి గ్రామకాపరస్తులైన అద్దెపల్లి శ్రీనివాసరావు గారు వారి ఇంటి ప్రక్కనగల కొలసాని రామచంద్రయ్య మరియు వారి కుటుంబ సభ్యులు వారి మీద పదేపదే ఫిర్యాదులు చేస్తూ వారిని మానసికంగా హింసించుచున్నారని కావున వారి నుంచి రక్షణ కల్పించవలసినదిగా కోరుతూ దాఖలు చేసిన ఒక అర్జీమొత్తం నాలుగు అర్జీలు వచ్చినవనితెలియజేశారు ఈ హద్దులను ఆయా శాఖలకు పంపించి సత్వరమే పరిష్కారం ఎలా చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ రామలక్ష్మి తెలిపారు ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు

## 31న జరిగే బాల మహోత్సవ్.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):విజ్ఞాన్స్ యూనివర్సిటీలో చిన్నారుల కోసం మొట్టమొదటి సారిగా జనవరి 31 నుంచి రెండు రోజుల పాటు నిర్వహించే రాష్ట్రస్థాయి బాల మహోత్సవ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు పిలుపునిచ్చారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో రాష్ట్రస్థాయిలో నిర్వహించే చిన్నారుల పండుగ "విజ్ఞాన్ బాల మహోత్సవ్‌కే25" పోస్టర్లను ఇప్పటికే విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఆవిష్కరించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ 6వ తరగతి నుండి 10వ తరగతి లోపు.. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థులు ఈ వేదికలో పాల్గొనవచ్చని తెలియజేసారు. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించి కూడా విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 90305 57363, 9493033592 నంబర్లను సంప్రదించాలని కోరారు. చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శించుకునేందుకు విజ్ఞాన్ బాల మహోత్సవ్ వేదికగా నిలిస్తుందన్నారు. ఇలాంటి వేదుకల్లో విద్యార్థులు పాల్గొనడం వలన నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయన్నారు.50కు పైగా ఈవెంట్ల నిర్వహణ..విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా జనవరి 31 నుంచి ఫిబ్రవరి 1 వరకు తొలిసారిగా నిర్వహిస్తున్న బాల మహోత్సవ్‌లో జూనియర్స్ ( 5 నుంచి 7 వ తరగతి), సీనియర్స్ (8 నుంచి 10వ తరగతి ) విద్యార్థులకు మొత్తం 50కు పైగా ఈవెంట్లను నిర్వహించనున్నారు. తొలుత నిర్వహించే స్పోర్ట్స్ ఫీట్‌లో బాలురకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, 100 మీటర్లు, 800 మీటర్లు, 4" 100 మీటర్ల రిలే నిర్వహిస్తామన్నారు. చిన్నారి బాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, 100 మీటర్లు, 800 మీటర్లు, 4" 100 మీటర్ల రిలే పోటీలు ఉంటాయన్నారు. వీటితో పాటు మ్యూజిక్ ( క్లాసికల్ సింగింగ్ సోలో, సింగింగ్ ఐడల్ లిటిల్ చాంప్, గ్రూప్ సింగింగ్, ఇన్స్ట్రుమెంట్ సోలో), డాన్స్ ( క్లాసికల్, వెస్ట్రన్, ఫోక్ గ్రూప్), లిటరరీ ( ఎస్సే రైటింగ్, లెటర్ రైటింగ్, జనరల్ క్విజ్, ఎలక్యూషన్), ఫైన్ ఆర్ట్స్ ( స్పాట్ పేయింటింగ్, క్లే మోడల్లింగ్) పోటీలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు, వారి సత్తాను పెంపొందించుకునేందుకు విజ్ఞాన్ బాల మహోత్సవ్ ఓ చక్కని వేదిక అని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులంతా ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి. సిపిఐ.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గ0 పొన్నూరు మండలం ములుకుదురు గ్రామంలో సోమవారం సిపిఐ పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం పేదలకు ఎల్లపట్టాలి ఇవ్వాలని పేర్లు సమీకరించి గ్రామ కార్యదర్శి అందించారు.వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి షేక్ గౌస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న గుంటూరు జిల్లా సిపిఐ కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 4 లక్ష రూపాయలు ఇస్తామని చేసిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలన్నారు. గృహ నిర్మాణ ధరలు పెరిగిన రీత్యా ములుకుదురు గ్రామంలోని నిరుపేదలకు మూడు సెంట్లు స్థలం కేటాయించి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొన్నూరు నియోజకవర్గ సిపిఐ ఆధ్వర్యంలో వందలాదిమంది తో ఇల్లు లేని నిరుపేదలందరిని సమీకరించి స్థానిక ములుకుదురు గ్రామ సచివాలయం వద్ద ఆందోళన చేపట్టి, అధికారులకు అర్జీలు దాఖలు చేయడం జరిగిందని . గతంలో ఇచ్చిన అర్జీలతోపాటు, కొత్తగా అర్హులైన వారందరిని సమీకరించి పట్టణాల్లో రెండు సెంట్లు , గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం ఇచ్చి 5 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని కోరుతూ తాహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అధికారులకు అర్జీలు ఇవ్వడం జరిగిందని అన్నారు. అయినా ప్రభుత్వం అధికారులు స్పందించకపోతే రాబోయే రోజుల్లో అర్హులైన పేదలందరిని సమీకరించి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున అర్జీదారులతో ఆందోళన నిర్వహించి, కలెక్టర్ కి అర్జీలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ బుజ్జి మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గ పరిధిలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించి ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇచ్చేంతవరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటూరి వెంకటేశ్వరరావు, రామిశెట్టి శ్రీనివాసరావు, త్రివేణి ,వెంకటేశ్వరమ్మ, నాగమ్మ, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరుగని పోరాట యోధుడు మంద కృష్ణ: కాపు యువసేన అధ్యక్షుడు కర్ణ శ్రీనివాసరావు.



పొన్నూరు(జనం రిపోర్టర్ ):దళితాభ్యుదయం కోసం,అణగారిన వర్గాల అభివృద్ధి కోసం,సామాజిక సమస్యలపై మానవత్వంతో దివ్యాంగులు, గుండె సంబంధిత చిన్నారుల చికిత్సల కోసం మూడు దశాబ్దాలుగా వెనకడుగు వేయకుండా అలుపెరుగని యుద్ధం చేస్తున్న పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ ను భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆంధ్రప్రదేశ్ కాపుయువసేన అధ్యక్షుడు కర్ణ శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో మంద కృష్ణ మరెన్నో ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## డీవీసీలో ఈసీజీ పై అవగాహన సదస్సు.




పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలము, వడ్లమూడి గ్రామములో డివిసి హాస్పిటల్ రీసర్చ్ సెంటర్ నందు ఆయుష్ హాస్పిటల్ విజయవాడ మరియు ఏపీ సి ఎస్ ఐ వారి సంయుక్త నిర్వహణతో గుండె పరీక్షకు సంబంధించి ఈసీజీ మీద అవగాహన కార్యక్రమాన్ని మెడికల్ కౌన్సిల్ సభ్యుల సమక్షంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుండెకు సంబంధించిన సమస్యలను ప్రాధమికంగా ఈసీజీ పరీక్ష ద్వారా ఎలా గుర్తించవచ్చో ఈసీజీ ని పరీక్షించిన తర్వాత ఏ పరిస్థితులలో కార్డియాలజిస్ట్ ను సంప్రదించాలి అనే విషయాలపై, హాజరైన వైద్యులకు డా. రామకిషోర్, డా. సోమశేఖర్, డా. రఘురామ్, డా. సుదర్శన్ మరియు డా. బుచ్చిబాబు సమగ్రంగా వివరించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ కార్డియాలజిస్ట్ డా. కనుమూరి శ్రీనివాసరెడ్డి యూనివర్సిటీ పర్యవేక్షకులుగా వ్యవహరించి ఈసీజీ అవేర్నెస్ ప్రోగ్రాంకు హాజరైన 207 మంది వైద్యులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిసి హాస్పిటల్ రీసర్చ్ సెంటర్ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, ఆయుష్ హాస్పిటల్ హెడ్ ఆఫ్ కార్డియాలజీ డా .శ్రీనివాస్ చౌదరి , ఏ పి సి ఎస్ ఐ ప్రెసిడెంట్ ఎన్నారై హాస్పిటల్ హెడ్ ఆఫ్ కార్డియాలజీ డా.జాన్ సతీష్ , ఏపీ సి ఎస్ ఐ ట్రెజరర్ %ఉ% పూర్ణ హార్ట్ సెంటర్ కార్డియాజిస్ట్ డా. పూర్ణానంద్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డివిసి హాస్పిటల్ రీసర్చ్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ధూళిపాళ్ల జ్యోతిర్మయి గారు, మెడికల్ డైరెక్టర్ డాఎఎ చల్లగుండ్ల శ్రీనివాస్ గారు, సి.ఓ.ఓ. డాఎఎ నవీన్ కరణం గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేసిన వైద్యులకు, యూనివర్సిటీ పర్యవేక్షకులకు, కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రముఖ కార్డియాలజిస్ట్ లకు, హాస్పిటల్ సిబ్బందికి, మీడియా మిత్రులకు మరియు ఇతర సహాయ సిబ్బందికి డివిసి హాస్పిటల్ రీసర్చ్ సెంటరు మేనేజ్మెంట్ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈనెల 29న సోషల్ ఆడిట్. ఎంపీడీవో



పొన్నూరు (జనం రిపోర్టర్ ):ఈనెల 29వ తేదీన పొన్నూరు ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పొన్నూరు ఎంపీడీవో చంద్రశేఖర రావు సోమవారం మీడియాకు తెలిపారు. 2023- 24 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి మండలంలోని 29 గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా పనులపై సోషల్ ఆడిట్ (సామాజిక తనిఖీ) నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## నంబూరు మినుము రైతు పొలంలో అనే కలుపు మందు



పెదకాకాని (జనం రిపోర్టర్ ):పెదకాకాని మండలం నంబూరు గ్రామ రైతు అయిన కూసం తిరుమలరెడ్డి వేసిన మినుములో ఊద నివారణకు) అనే కలుపు మందు పిచికారి చేసినను తలుపు నివారణ అవలేదని ఫిర్యాదు అందిన మేరకు లాం శాస్త్రవేత్తలు టీం డాక్టర్.. వెంకటలక్ష్మి గారు డేటా సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ పి వెంకటరావు గారు ప్రధాన శాస్త్రవేత్త అపరాల విభాగం డాక్టర్ ఎస్ ప్రతిభ శ్రీ గారు ప్రధాన శాస్త్రవేత్త కలుపు శాస్త్ర విభాగం మేము పరిశీలించడం జరిగింది డాక్టర్ ప్రతిభ శ్రీ గారు మాట్లాడుతూ అనే కలుపుమందు మేము పైరులు సిఫార్సు లేదని రైతులు కలుపు మందులు వాడేటప్పుడు నిపుణుల సిఫార్సు మేరకు మాత్రమే వాడాలని తెలియజేశారు కలుపు మందు వాడేటప్పుడు రైతులు తగు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని ముఖ్యంగా కలుపు మందు మోతాదు తగినంత పంట దశ కలుపు దశ రెండు మూడు ఆకుల దశ నెలల్లో తేమ మరియు మందు ద్రావణం తప్పనిసరిగా సిఫార్సు మేరకు వాడాలని శాస్త్రవేత్తలు తెలియజేశారు ఈ పొలం పరిశీలనలో మండల వ్యవసాయ అధికారి పి సంధ్యారాణి. టీ త్రివేణి అఖిల ఎం హేమంత్ డీలర్ బి నాగిరెడ్డి రైతులు జొన్నల కరుణాకర్ రెడ్డి జొన్నల శివారెడ్డి కొండవీటి కోటేశ్వరరావు తదితరులు రైతులు అధికారులు పాల్గొన్నారు

## అశ్వారావుపేటలో భయపెడుతున్న వీధి కుక్కలు



అశ్వారావుపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: (జనం రిపోర్టర్ ):అశ్వారావుపేట పట్టణంలోని కోనేరు బజారు లో తానికొండ కొండయ్య అనే రైతు గొర్ల సావిడిలోకి వీధి కుక్కలు చొరబడి కట్టేసి ఉన్న నాలుగు గేద దూడలపై విచక్షణారహితంగా దాడి చేసి గేద దూడల కండను పీక్కు తిన్నాయి. బాధిత రైతు కర్రలతో బెదిరించిన లెక్కచేయకుండా రైతు పైన కూడా తిరగబడ్డాయి. గ్రామస్తులు కేకలు వేస్తూ కర్రలతో బెదిరించడంతో అక్కడినుండి పారిపోయిన వీధి కుక్కల పక్కనే ఉన్న మరో ఇంట్లో కట్టేసి ఉన్న గేదపై దాడి చేశాయి. వీధి కుక్కల బారి నుండి తమను రక్షించాలని గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు.c అశ్వారావుపేట మండల కేంద్రంలో వీధి కుక్కల బెదద ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. ఒకప్పుడు వీధి కుక్కలు అపరిచితుల రాకపోకలను పసిగట్టి ప్రజలకు రక్షణ కల్పించేవి. కానీ, ఇప్పుడు అవే కుక్కలు ప్రజలు, ముఖ్యంగా పసిపిల్లల పాలిట మృత్యు మృగాలుగా మారాయి. ప్రతీ వీధిలో గుంపులు గుంపులుగా వీధి కుక్కలు సంచరిస్తుండటంతో కాలినడకన వెళ్లే ప్రజలకు ప్రాణ భయం ఏర్పడుతోంది. ఉదయం మరియు సాయంత్రం ఈ కుక్కల సంచారం మరింత ఎక్కువగా ఉంటుంది. వాకింగ్, జాగింగ్ కోసం బయలుదేరే వాళ్లకు ఈ సమస్య మరింత ఇబ్బందికరంగా మారింది. వీధి కుక్కలు ఒక్కసారిగా మనుషులపై మొరుగుతూ దాడి చేయడం అనేక సందర్భాల్లో జరిగింది, దీంతో ప్రజలు వీధుల్లోకి రావాలంటేనే భయపడుతున్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారి పట్ల కూడా ఈ కుక్కలు దాడి చేస్తూ, వాహనదారులకు గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. చిన్న పిల్లలపై ఈ పరిస్థితులు మరింత భయానకంగా ఉన్నాయి. చిన్నారులు వీధుల్లోనే కాక ఇంటి ఆవరణలో ఆడుకుంటున్నా కుక్కల దాడికి గురయ్యే ప్రమాదం ఉంది. ఇటీవలి కాలంలో కుక్కల దాడుల కారణంగా గాయపడిన చిన్నారులు, పెద్దవాళ్ల గురించి తరచుగా



వార్తల్లో వినిపిస్తోంది. కొన్ని ఘటనల్లో పిల్లలు ప్రాణాలు కోల్పోయిన వార్తలు కూడా కలచివేస్తున్నాయి. వీధి కుక్కలను పట్టుకోవడానికి అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి. కుక్కలను పట్టుకుని సురక్షిత స్థలాలకు తరలించి, ప్రజలకు తగిన సంరక్షణ కల్పించాలి. ప్రజలకు కుక్కల తీరు గురించి అవగాహన కల్పించి, ఎలా స్పందించాలనే అంశాలను తెలియపరచాలి. అదేవిధంగా ప్రజలు కూడా కొన్ని సూచనలు, జాగ్రత్తలు పాటించాలి. నిర్మానుష్య ప్రదేశంలో ఒంటరిగా వెళ్ళకూడదు. వీధి కుక్కల బారినపడకుండా ఎవరికి వారు జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలను ఒంటరిగా వదిలి పెట్టకూడదు, ఎప్పటికప్పుడు పిల్లలను గమనించాలి. అధికారులు మరియు నాయకులు ప్రజల భద్రతే ప్రధానంగా భావించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా కాకుండా.. పరిస్థితులు మరింత తీవ్రరూపు దాల్చకముందే స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ సమస్యను సీరియస్‌గా తీసుకుని, వీధి కుక్కల బెదదను నివారించే చర్యలు తక్షణమే చేపట్టాలని, భయంతో జీవిస్తున్న అశ్వారావుపేట ప్రజలకు కుక్కల బెదద నుంచి పరిష్కారం చూపి భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన పెదకాకాని సిఐ




పెదకాకాని (జనం రిపోర్టర్ ):తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను పెదకాకాని సిఐ నారాయణస్వామి గారు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 100 మంది విద్యార్థులకు బూట్లు విరాళంగా ఇచ్చిన ఆంజనేయులు గౌడ్




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ): మొయినాబాద్ మండలం.చిన్నమంగళారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 100 మందికి స్కూల్ బూట్లు విరాళంగా ఇచ్చిన చిన్నమంగళారం గ్రామ యువ నాయకులు అవిశేపేట ఆంజనేయులు గౌడ్ గారికి ప్రధాన ఉపాధ్యాయులు బాలరాజ్ గారు ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ గారు మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువు కొరకు మత వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని విద్యార్థులు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు నాయకులు యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి పౌరుడు తన హక్కుల తో పాటు కర్తవ్యాలను పాటించడం లో బాధ్యత తీసుకోవాలి

### ఐ సి ఎఫ్ ఎ ఐ లా కాలేజ్ ప్రొఫెసర్ డీన్ వై ప్రతాప్ రెడ్డి




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ): శంకర్ పల్లి మండలంలోని, ఐసిఎఫ్ఎఐ లా స్కూల్, ఐఎఫ్ హెచ్ఈ హైదరాబాద్‌లోని లీగల్ ఎయిడ్ సొసైటీ 2025, జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రొద్దుటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వీధి నాటకాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం లో రాజ్యాంగంలో పేర్కొన్న పౌరుల ప్రాథమిక కర్తవ్యాలను హైలైట్ చేస్తూ, ప్రజలలో అవగాహన కల్పించి, బాధ్యతాయుతమైన పౌరులుగా మారడానికి రూపొందించబడింది.ఐ సి ఎఫ్ ఏ ఐ లా స్కూల్ డీన్ ప్రొఫెసర్ వై. ప్రతాప్ రెడ్డి రాజ్యాంగం ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు కర్తవ్యాలను పాటించడంలో బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.లీగల్ ఎయిడ్ సభ్యులు ఆర్టికల్ 51ఎ కింద ఉన్న పదకొండు ప్రాథమిక కర్తవ్యాలను వివరించే చక్కని పోస్టర్లను ప్రదర్శించారు. వీధి నాటకం విద్య, పర్యావరణ కాలుష్యం, మరియు మూఢనమ్మకాల వంటి ప్రధాన సమస్యలపై చైతన్యాన్ని కలిగించింది.కార్యక్రమం చివరిలో, గ్రామస్తులు మరియు విద్యార్థులు ఈ కర్తవ్యాలను తమ జీవితాల్లో పాటించేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో లా స్కూల్ ప్రొఫెసర్లు, ఇక్వె లా విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిష్కార వేదికలో 4 ఫిర్యాదులు. వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్ రాజరాజేశ్వరీ.



నరసాపురం(జనం రిపోర్టర్ ): స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నాలుగు ఫిర్యాదులు అందినట్టు తహశీల్దార్ టి.రాజరాజేశ్వరీ తెలిపారు. మండలంలోని భూ సమస్యలకు సంబంధించి , పాస్ బుక్ లు సంబంధించి ఫిర్యాదులు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి వి ఎస్ రామకృష్ణంరాజు, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

## : మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నన్ను గెలిపించండి ఎమ్మెల్సీ అభ్యర్థి పోకల నాగయ్య



చొప్పదండి,(జనం రిపోర్టర్ ): ఉపాధ్యాయ అధ్యాపక సమస్యలపై మీ వెంట ఉండి మీ సమస్యను పరిష్కారం చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి పోకల నాగయ్య అన్నారు. సోమవారం రోజున లిటిల్ ఐలాండ్ హై స్కూల్ చొప్పదండి లో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులతో ఎమ్మెల్సీ అభ్యర్థి పోకల నాగయ్య సమావేశమయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మీలో ఒక్కడిని ప్రైవేటు ఉపాధ్యాయ అధ్యాపక సమస్యలపై మీ వెంట ఉండి మీ సమస్యను పరిష్కారం చేయగల శక్తి నాకు ఉందని ఎప్పుడు ఏ సమస్య వచ్చినా మీవెంటే ఉంటానని 19 సంవత్సరాలుగా ప్రిన్సిపాల్ గా అధ్యాపకుని గా పనిచేశానని మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మీలో ఒకడిని గెలిపించుకోవాలని ఉపాధ్యాయులను వేడుకున్నారు.కార్యక్రమంలో లిటిల్ ఐలాండ్ స్కూల్ చైర్మన్ కడారి రవికుమార్, శివకుమార్, జీవన్ సింగ్ జి. భాగ్య, శైలజ,శ్యామల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపకులు, ఆకాష్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# సకల జనుల అద్భుతాల వేదికగా మహోత్సవములు



పెదకాకాని (జనం రిపోర్టర్ ):దేవుడు లోకమునకు వెలుగై ఉన్నాడు.దేవుని వారసులం.. పరలోక పౌరులం.దేవునికి కృతజ్ఞత కలిగి ఉండాలివిజయానికి తొలి మెట్టు... విశ్వాసంబైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ .జె. శామ్యేల్ కిరణ్.సకల జనులకు అద్భుతాల వేదికగా బైబిల్ మిషన్ మహోత్సవాలు నిలిచాయని బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ .జె. శామ్యేల్ కిరణ్ అన్నారు.ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట మహోత్సవాల ప్రాంగణంలో వేయబడిన పందిరిలో ఫాదర్ ఎం దేవదాసు అయ్యకు దేవుడు బయలపరిచిన 87వ బైబిల్ మిషన్ మహోత్సవాలు సోమవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా భక్తులను ప్రోత్సాహపరిచే విధంగా దైవ సందేశాలు కొనసాగాయి.ప్రధానంగా మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ .జె. శామ్యేల్ కిరణ్ కొనసాగించిన దైవ సందేశం భక్తులలో విశ్వాసాన్ని నింపింది. ఈ సందర్భంగా యేసు క్రీస్తు చేసిన అద్భుతములను ఉదాహరించారు.ఆనాటి యెరికో పట్టణములో ఉన్న అంధత్వం కలిగిన వ్యక్తితనకు చూపు ప్రసాదించమని విశ్వాసంతో ప్రార్థించగా, అతని జీవితంలో ఏసుక్రీస్తు ప్రభువు అద్భుత కార్యములు చేసినట్లు వివరించారు. దేవుని గురించి వినుట, విశ్వసించుట ద్వారా మాత్రమే అతడు కంటి చూపు పొందినట్లు చెప్పారు.తన పట్ల దేవుడు చూపిన కృపను వ్యర్థపరచకుండా ఆయనను మహిమపరస్తూ ఆయనను వెంబడించాడు. దానిని బట్టి అనేకులు దేవుని స్తుతించారు. ప్రభువును స్తుతించాడు. అనేకులు స్తుతించడానికి కారకుడయ్యాడుఅని ప్రధాన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భక్తులకు




వివరించారు.నేటి క్రైస్తవ్యం ఆధ్యాత్మిక అంధకారంలో కొట్టుమిట్టాడుతూ, కన్నులుండి ఆత్మీయ అంధులుగా జీవిస్తున్న మన జీవితాలు వెలుగుమయం కావాలంటే దేవుని వాక్యం వినడం, విశ్వసించటం, విధేయత కలిగి జీవించటం వంటి ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా జీవ వాక్యంతో లోకమందు జ్యోతుల వలె ప్రతి ఒక్కరు ప్రకాశించాలని కోరారు.దేవుని వారసులం... పరలోక పౌరులంప్రేమ, దయ వాక్కులతో ఎంతోమందికి అద్భుత కార్యములు చేసిన ఏసుక్రీస్తు ప్రభువుకు మనం నిజమైన వారసులమని... పరలోక పౌరులం అని ఆయన అన్నారు. బైబిల్ మిషన్ కువారసత్వము గుంటూరు కేంద్రముగా ఉన్న బైబిల్ మిషన్ మాత్రమే కలిగి ఉందని సభా ముఖముగా నినదించారు.భగవంతుడు మన జీవితాల పట్ల చేస్తున్న అనేక అద్భుతములకు కృతజ్ఞులై ఉండాలని సూచించారు.తొలుత తూర్పుగోదావరి జిల్లా సంగీత బృందం ప్రత్యేక క్రైస్తవ గీతాలు ఆలపించారు. బైబిల్ మిషన్ జాయింట్ సెక్రటరీ, రెవరెండ్ డి సుధాకర్, రెవరెండ్ కే ఏసురత్నం,రెవరెండ్ ఎన్ సత్యంబాబు,,రెవరెండ్ మహిమాకర్షణ కుమార్, రెవరెండ్ సిహెచ్ షాలేము శరత్ తదితరులు దైవ సందేశాలు అందించారు.బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ .జె. శామ్యేల్ కిరణ్ , వైస్ ప్రెసిడెంట్ రేవరెండ్ పి. జాన్ దేవదాసు , సెక్రటరీ రేవరెండ్ కె. ప్రశాంత్ కుమార్ , జాయింట్ సెక్రటరీలు రేవరెండ్ డి. సుధాకర్ ,రేవరెండ్ జె. ఆగమన రావు , రేవరెండ్ ఎం. సజీవరావు మరియు గవర్నింగ్ బాడీ సభ్యులు సారధ్యంలో వివిధ కమిటీల కృషితో ఈ ఏడాది ఆధ్యాత్మిక క్రైస్తవ ఉత్సవాలు ప్రతిష్టాత్మకంగా రెండో రోజు కొనసాగాయి.పెదకాకాని స్వస్తిశాలకు పెరిగిన భక్తుల తాకిడిబైబిల్ మిషన్ మహోత్సవాలకు హాజరైన భక్తులు పెదకాకాని స్వస్తిశాలకు తరలి వెళ్లడంతో అక్కడ భక్తుల తాకిడి పెరిగింది. భక్తిశ్రద్ధలతో స్వస్తిశాలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేసుకున్నారు. మహోత్సవాలకు హాజరైన ప్రతి ఒక్కరు పెదకాకాని తోటకు వెళ్లడం, దేవునికి ప్రార్థించుట తరతరాలుగా వస్తున్న మంచి సంప్రదాయంగా ఉంది.మహోత్సవాలకు ప్రముఖుల హాజరుబైబిల్ మిషన్ మహోత్సవాలకు మంగళవారంమాజీ మంత్రివర్యులు, వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు అనంద్ బాబు,రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల ఇమ్మానుయేలు తదితరులు హాజరయ్యారు. వారికి నిర్వాహకులు ఆశీర్వాదాలు పలికారు.నేటి షెడ్యూల్ వివరాలు:-బైబిల్ మిషన్ మహోత్సవాలలో భాగంగా మంగళవారంతెల్లవారుజామున ధ్యానం, కృష్ణాజిల్లా సంగీత బృందం క్రైస్తవ కీర్తనల ఆలాపన, బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ .జె. శామ్యేల్ కిరణ్ , వైస్ ప్రెసిడెంట్ రేవరెండ్ పి. జాన్ దేవదాసు, జాయింట్ సెక్రటరీ రేవరెండ్ జె ఆగమనరావు, సాయంత్రం,రేవరెండ్ జే. వినోద్ కుమార్‌పాస్టర్లు జి శామ్యూల్, వి సతీష్ బాబు తదితరులు దైవ సందేశాలు అందిస్తారు

## విజయవంతంగా జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడాకారులను,ప్రేక్షకులు,విద్యార్థులమా మన్ననలు పొందిన జమాల్ జమాల్ ఖాన్








ఎటపాక (జనం రిపోర్టర్ ):సంస్కృతిక సమ్మేళన కార్యక్రమాలుద.అలరించిన ఆట పాటలు.... ప్రేక్షకులను ఆకట్టుకున్నచిన్నారుల విచిత్ర వేషధారణ...క్రీడల్లో ప్రతిభావంతులకు భారీ నగదు బహుమానం... జెకె సిటీ జ్ఞాపికలు అందజేత.... తెలుగువారి ప్రియమైన పెద్ద పండుగ సంక్రాంతి సందర్భంగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ సారధ్యంలో 40 రోజుల పాటు జరిగిన అంతర్రాష్ట్ర క్రికెట్, వాలీబాల్ పోటీలు ఆర్చరీ, ఫుట్బాల్, ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. క్రీడల్లో విజేతలైన వారికి గణ తంత్ర దినోత్సవ సందర్భంగా క్రీడాకారులకు కళాకారులకు ప్రోత్సాహకాలను అందజేయడం జరిగింది... జమాల్ ఖాన్ స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులు తొలుత జ్యోతి ప్రజ్వలన చేశారు..అనంతరం జరిగిన కార్యక్రమంలో కళ వేదికపై పాల్వంచకు చెందిన ఎస్కే హుస్సేన్ చింతూరు చల్లని పల్లె తల్లి అని పాటను ఆలపించారు. ములుగు జిల్లాకు చెందిన మార్తా రవి పలు చలనచిత్రాల్లోను ఈటీవీ జబర్దస్త్ అంతర్జాతీయ కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రముఖ ఇంద్ర జాలికుడు అద్భుత ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. మండలంలోని పలు విద్యాసంస్థలకు చెందిన బాల బాలికలు చిన్నారుల ఫ్యాషన్ షో తో పాటు స్వతంత్ర సమరయోధుల వేషధారణలు, నేటి సమాజంలో సెల్ఫోన్ వాడకంపై యువత సామాజిక స్పృహను కోల్పోవడం సెల్ఫీలతోనే సరిపెట్టుకోవడం విద్యార్థులు సెల్ఫోన్ వినియోగం దుష్ప్రభావ సందేశాన్ని అందజేసే విధంగా చేసిన ప్రదర్శన స్ఫూర్తిదాయకంగా నిలిచింది. మూడువేల కు పైగా ఈ కార్యక్రమానికి ప్రేక్షకులు హాజరై విజయవంతం గా కార్యక్రమం కొనసాగింది. జమాఖాన్ ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ ఏజెన్సీ నాలుగు మండలాలో నే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఒరిస్సా ఛత్తీస్‌గఢ్ లో కూడా ట్రస్ట్ ద్వారా అనేకమంది వరద బాధితులకు, అగ్ని బాధితులకు, వికలాంగులకు, అనాధలకు ట్రస్ట్ ద్వారా లక్షలాది రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. 2022 నుండి 23 సంవత్సరకాలంలో 31, 40,000 బాధితులకు వస్తు నగదు రూపేనా సహాయం అందజేయడం జరిగిందన్నారు. 2023 నుండి 2020 నాలుగు వరకు సంవత్సర కాలంలో 44 లక్షల 30 వేల రూపాయల ఖర్చుతో వివిధ గ్రామాల్లో బోర్లు వేసి నీటి ఎద్దడిని తీర్చడం జరిగింది. వరద బాధితులకు ఇల్లు కోల్పోయిన వారికి ఇంటి నిర్మాణ సామాగ్రి, నిత్యవసర వస్తువులు బట్టలు వంట పాత్రలతో సహా నగదు పైకాన్ని కూడా అందజేయడం జరిగింది. అర్థ శతాబ్దపు అంధకారాన్ని బ్రిడ్జిపై విద్యుత్ లైట్లను 70 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసి వెలుగులు నింపారని కొనియాడారు. నిర్ణయ సంఘం నడుపుతున్న వృద్ర అనాధ ఆశ్రమాన నిర్మాణానికి 1,50,000 విలువ చేసే పై కప్పును ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. చింతూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో త్రాగునీరు సమస్య తెలిపిన అధికారుల మాట ప్రకారం 65 వేల రూపాయల వ్యయంతో మంచినీటి బోరు ఏర్పాటు. మారుమూల గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించడం, వీధిలైట్లు సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారని ఇంకా నాలుగు మండలాల్లో ఏంటి యజమానులు అకాల మరణం చెందిన బాధిత కుటుంబాలకు తక్షణసాయంగా 5000 రూపాయలను అందజేయటం ప్రమాదంలో కాళ్లు కోల్పోయిన వారికి సొంత ఖర్చులతో జైపూర్ కాళ్ళను ఏర్పాటు చేశారు. ఇలా అనేక సహాయ కార్యక్రమాలపై జమాల్ ఖాన్ ట్రస్ట్ ను వారి సేవలను కొని ఆడారు. అనంతరం లక్కీ డ్రా ద్వారా పలువురికి విలువైన వస్తువులు వేదికపై అందజేశారు. అనంతరం గోల్డ్ మెడల్ గ్రహీత మధు చందన వెయిట్ లిఫ్టర్ కు గంగాధర్ కు స్థానిక యువత జెకె సిటీ సన్మానం నిర్వహించారు. జమాల్ ఖాన్ను కూడా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెకె సి టి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్, తనయుడు ఇమ్రాన్ ఖాన్, అబ్రార్ ఖాన్, అటవీ శాఖ అధికారి తిమ్మ సాయి, సిపిఎం మండల కార్యదర్శి పల్లపు వెంకట్, బిజెపి మండలాధ్యక్షులు దాసరి వెంకటరమణ, వైస్ ఎంపీపీ సుధాకర్ చిన్ని, టిడిపి నాయకులు పి సాల్మన్ రాజు, ముత్యాల శ్రీరామ్, పొదిలి రామారావు, నరసింహారావు, సురేష్ చౌదరి, జనసేన మండలాధ్యక్షులు మడివి రాజు, కూనవరం మండలాధ్యక్షుడు చందు, రసూల్, విఆర్ పురం మండల మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు ఎస్ కె రియాజ్, జీవన్ కుమార్, మన్యం కవి నూనె రమేష్,ఎస్కే షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.



## యూనిఫైడ్ పెన్షన్ విధానం వద్దు ఓల్డ్ పెన్షన్ విధానమే ముద్దు: పి ఆర్ టి యు

అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):కేంద్రం తీసుకొస్తున్న యూనిఫైడ్ పెన్షన్ విధానం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతారని తెలంగాణ ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ టీచర్స్ యూనియన్ నాయకులు రాజు, వెంకటన్న ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలో విధినిర్వహణలో సోమవారం బోజన విరామ సమయంలో ఆ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అమరచింత మండల శాఖ అధ్యక్షులు యం.రాజు, ప్రధాన కార్యదర్శి యస్ .వెంకటన్నల నేతృత్వం లో కేంద్రప్రభుత్వం ఏప్రిల్ 1, 2025 నుండి ఓల్డ్ పెన్షన్ స్కీం స్థానంలో యూనిఫైడ్ పెన్షన్ విధానమును ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సి పి ఎస్ ను పూర్తిగా రద్దుపరచి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానమును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. తహసీల్దార్ నిరసన తెలిపి ఆర్. ఐ గోపాల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు సద్దల శ్రీనివాసులు, అమరచింత మండల అసోసియేట్ అధ్యక్షులు హనుమంతు, కోశాధికారి దోమ శ్రీనివాసులు, మండల కార్యదర్శి నాగరాజు, సీనియర్ సభ్యులు సందీప్, అనిల్ కుమార్ తహసీల్దార్ కార్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ కనబరిచిన ఐశ్వర్య ను అభినందించిన మక్తల్ ఎమ్మెల్యే



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):అమరచింత పట్టణంలోని దేశాయి మురళీధర్ రెడ్డి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన క్రీడా పోటీల్లో కబడ్డీ క్రీడల్లో రాణించి అంగవైకల్యం ఉన్న క్రీడల్లో ప్రతిభ చాటిన ఐశ్వర్య కు అభినందించి శాలువాతో సన్మానించి ఫీల్డ్ బహుకరించి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి స్వతహాగా నగదును అందజేశారు. ఈ సందర్భంగా దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి అధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్థిని ఐశ్వర్య అంగవైకల్యం ఉన్న కబడ్డీ క్రీడల్లో ప్రతిభ చాటినందుకు మా సమితి నుండి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ విజయానికి అంగవైకల్యం అడ్డు కాదని ఆత్మవిశ్వాసంతో ప్రపంచంలో ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థిని క్రీడాకారులతో పాటు కృత్రిమ కాలుతో సహాయంతో అందరితో సమానంగా క్రీడల్లో రాణించిన విద్యార్థిని ఐశ్వర్య మరిన్ని ఉన్నతమైన జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలని దివ్యంగురాలైన ఆమెను మా సేవా సమితి ప్రోత్సహించేందుకు ఎప్పుడు ముందుంటుందని అన్నారు అమరచింత పట్టణంలోని బాలికల ఉన్నంత పాఠశాల 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఐశ్వర్య కు పట్టణ పుర ప్రముఖులు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయూబ్ మండల విద్యాధికారి భాస్కర్ సింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ గంధం కళావతమ్మ అమరచింత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దిర్యాల వేదికగా నాలుగు పథకాల అమలు కార్యక్రమాన్ని ప్రారంభించిన రామగుండం శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్




రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం: జనవరి 26 నుండి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు కార్యక్రమాన్ని అంతర్గాం మండల తహశీల్దార్ ,అంతర్గాం మండల అభివృద్ధి అధికారి నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ...తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తలపెట్టిన ఈ నాలుగు పథకాలు నేటి నుండి అమలు



కాబోతున్న తరుణంలో లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అర్హత ఉండి ఎవరి పేరు అయితే రాలేదో వారి ఇంటికి మీరు వెళ్లి మరల దరఖాస్తు చేపించి , అధికారులు దృష్టికి తీసుకురావాలని కాంగ్రెస్ నాయకులను కోరారు.గత ప్రభుత్వం రైతులను ఏవిధంగా మోసం చేసిందో మీ అందరికి తెలుసు , పండించిన పంట అకాల వర్షాలు కురిసి పంట నష్టం జరిగిన ఏనాడు ఆ నాయకులు రైతులకు భరోసా ఇచ్చిన దాఖలాలు లేవు, కానీ ఆయాల్లా నేను వెళ్లి రైతులకు మన కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది మీకు అండగా ఉంటుందని భరోసా కలిపిస్తే, కేసీఆర్ కు భజన చేసిన నాయకులు బి.ఆర్.ఎస్ నాయకులు.బి.ఆర్.ఎస్ ప్రభుత్వం తాలు, తప్ప, మట్టి ఇలా అనేక కారణాలు చెప్పి రైతుల రక్తం తగిన రోజులు మీకు తెలుసు , మరి పక్క మిల్లర్లు తరుగుదల పేరుతో దోసుకున్న దుస్థితి కూడా మీకు తెలుసు, మన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినా వెంటనే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒక్క గింజ తరుగు పోకుండా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కలిపించి, ప్రతి గింజను కొనుగోలు చేసిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంతేకాకుండా 500 రూపాయల బొనస్ తో సన్నలు కొనుగోలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ది అని గర్వంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెంద్ర హనుమారెడ్డి,రెండు మండలాల కోఆర్డినేటర్ గాదె సుధాకర్ పటేల్,మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి, వైస్ చైర్మన్ మద్ది తిరుపతి ,గ్రామ అధ్యక్షులు దొరిశెట్టి రాజేందర్, సీనియర్ నాయకులు దొరిశెట్టి భోజన్న, మాజీ ఉపసర్పంచ్ ముక్కెర మల్లయ్య, అంతర్గాం మండల యూత్ ప్రెసిడెంట్ దొరిశెట్టి శ్యాం సుందర్, నాయకులు ప్రజలు తదితరులు ఉన్నారు.

## కాటమయ్య రక్ష కవచ్ కిట్ల ట్రైనింగ్ బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు అచ్యుతాపురం రాక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,(జనం రిపోర్టర్ ): అశ్వారావుపేట మండలం, అచ్యుతాపురం గ్రామంలో దమ్మపేట కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మరియు బిసి వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్లుగీత వృత్తి దారులకు కాటమయ్య రక్ష కవచ్ కిట్ల ట్రైనింగ్ ని నల్గొండ జిల్లా నుంచి వచ్చిన శిక్షణ నిర్వాహకులు సమక్షంలో సోమవారం రోజున అచ్యుతాపురం గ్రామంలో రామాలయం ఎదురుగా గల తాటి చెట్ల వద్ద నిర్వహించారు. ట్రైనింగ్ అనంతరం సభ్యులకు బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారిణి విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ అట్టం లక్ష్మణరావు, దుర్గమ్మ మరియు ప్రొఫెషనల్ ఎక్సైజ్ శాఖ డిపార్ట్మెంట్ పి. భరత్ ఆధ్వర్యంలో కాటమయ్య రక్ష కవచ్ కిట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం గ్రామ ప్రజలు కొనకళ్ళ కృష్ణ, బైగాని కృష్ణ, కొనకళ్ళ లక్ష్మీనర్సు, పానుగంటి చెన్నారావు, గొల్లపల్లి సత్యనారాయణ, దమ్మపేట కల్లుగీత సొసైటీ ఇంచార్జ్ పానుగంటి లక్ష్మణ్ గౌడ్, సభ్యులు పానుగంటి రామారావు, కొనకళ్ళ వెంకట్రావు, కాసగాని సూరిబాబు, పానుగంటి వెంకటేశ్వరరావు, కొప్పుల రాంబాబు, బొమ్మగాని చిన్న లక్ష్మీనారాయణ, పానుగంటి దుర్గారావు, బైగాని రాంబాబు, గొల్లపల్లి ప్రసాద్, కొనకళ్ళ గంగాధరరావు, గొల్లపల్లి ఆదినారాయణ, కొనకళ్ళ చెన్నారావు, పర్సా చెన్నారావు, కొనకళ్ళ మహేష్, బైగాని సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా, బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 27. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు ప్రత్యేక అధికారిగా, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రామగుండం నగర కార్పొరేషన్ పాలకవర్గం కాలపరిమితి జనవరి 26 ,2025న. ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ పెద్దపల్లి ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందేఈ సందర్భంగా రామగుండం ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ , రామగుండం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## నిరుపేద యువతి వివాహానికి రూ.10వేల ఆర్థిక సహాయం...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 27. ముస్లీం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ తరపున గోదావరిఖని శివాజీ నగర్ కు చెందిన నిరుపేద యువతి వివాహ నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. స్థానిక శివాజీనగర్ కు చెందిన కే.శే. మహ్మద్ సుబహాన్ కూతురు మహ్మద్ రిజ్వానాకు ఈ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. గత 20 సంవత్సరాలుగా ముస్లీం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సామాజికంగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుంది. దానిలో భాగంగా పేద వారికి వివాహాలు, నిరుపేద విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ, పేద వారికి ఆఖరి మజిలీ ఖర్చులు, అంత్యక్రియ ఖర్చులు, ఉచిత కంటి వైద్య శిబిరాలు, రక్తదాన కార్యక్రమాలు, ఉచిత డెంటల్ శిబిరాలు,అలాగే వివిధ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఆర్గనైజేషన్ అధ్యక్షులు షేక్ హాజీ అలీ అన్నారు. ఇలాంటి అనేక కార్యక్రమాలు ముందు ముందు కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలొ అందరూ పాల్గొని చేయూత నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు మీర్ జాకీర్ అలీ, షేక్ బాజీ, సయ్యద్ జానీ, మహ్మద్ ఖాసీం, రియాజ్ బేగ్, మహ్మద్ మున్వర్,హస్సేన్ చిస్తి, ముబీన్, మీర్ ఫయాజ్ అలీ, సయ్యద్ మొయిన్, జహీర్, షఫి, నయీం, తాజ్, రహ్మత్, జీషాన్, బాబా, అల్మారి తాజ్, చోటు, అన్వర్, నిసాద్, ఆఫ్రిద్, అబుబాకర్,టిప్పు సుల్తాన్, సోహెల్, అజార్, పురాన్ అధిక సంఖ్యలో ముస్లీంలు పాల్గొన్నారు.

## పాదయాత్రతో చరిత్ర సృష్టించిన తెలుగుదేశం జనమే బలమై, యువతే బలగమై

### యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర జైత్రయాత్రగా రాళ్లు విసిరినా, దాడులు చేసినా అదరక, బెదరక యువగళం పాదయాత్ర ప్రపంచ దేశాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా కీలకపాత్ర కూటమి ఘన విజయానికి కీలకపాత్ర వహించారు నారా లోకేష్

#### మంత్రి నారా లోకేష్ ప్రతి క్షణం పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా అడుగులు



**బాపట్ల జిల్లా :-(జనం రిపోర్టర్ ): బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూప్రపంచ దేశాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త తలెత్తుకొని చేసేలా యువగళం పాదయాత్రతో చరిత్ర సృష్టించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్,రియల్ టైం గవర్నెన్స్ మంత్రివర్యులు నారా లోకేష్ యువగళం పాదయాత్రకు నేటితో రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నాను అని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో పెనుమార్పులకు కారణమైన ఈనాటి ప్రజా ప్రభుత్వం ఏర్పడటానికి... జగన్ వైసీపీ పార్టీ తుడిచిపెట్టుకు పోవడానికి సరిగ్గా రెండేళ్ల క్రితం ఇదే రోజున యువగళం తొలి అడుగు పడింది.ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ఇబ్బందులు సృష్టించినా, అడ్డుకోవాలని కుట్రలు పన్నినా...జనమే బలమై, బలగమై యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర జైత్రయాత్రగా నడిపించారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం కుప్పంలోని వరదరాజస్వామి దేవస్థానం నుండి యువగళం పాదయాత్ర ప్రారంభమైంది. విశాఖ జిల్లా విశాఖపట్నం, అగనంపూడి లో పూర్తిచేశారు. 3,132 కిలోమీటర్లు, 226 రోజులు ఈ పాదయాత్ర సాగింది. నాటి వైసీపీ పాలకులు యువనేత యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు టీడీపీ నాయకులపై అనేక అక్రమ కేసులు పెట్టినా, రాళ్లు విసిరినా, దాడులు చేసినా అదరక, బెదరక యువగళం పాదయాత్రను ముందుకు తీసుకెళ్లారు. చివరకు కూటమి ఘన విజయానికి కీలకపాత్ర వహించారు. నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నారా లోకేష్ ఆలోచనలకు యువత పెద్ద ఎత్తున ఆకర్షితులౌతున్నారు. నారా లోకేష్ పాదయాత్రలో ప్రజలు విన్నవించుకున్న సమస్యలను పరిష్కరించేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. యువత భవిష్యత్తుకు,రాష్ట్ర అభివృద్ధికి ఆయన అన్ని విధాల పాటుపడుతున్నారు.తండ్రికి తగ్గ తనయుడిలా సీఎం చంద్రబాబు వలే మంత్రి నారా లోకేష్ ప్రతి క్షణం పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేపట్టి విద్యార్థులను ఉన్నత మార్గంలో నడిపించేందుకు ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రాన్ని ఐటీ హబ్ గా మార్చేందుకు ఏఐ టెక్నాలజీకి దేశంలో ఏపీని కేంద్రంగా మార్చేందుకు ఆయన చేస్తున్న కృషి హర్షణీయమని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కొనియాడారు**

## ఎమ్మార్పీఎస్ సంస్థను స్థాపించి సామాజిక న్యాయం కోసం,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సుదీర్ఘ కాలంగా అలుపెరగని పోరాటం చేస్తున్న మంద కృష్ణ కు పద్మ శ్రీ అవార్డు రావడం సంతోషకరం.

### : ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య..



,ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,(జనం రిపోర్టర్ ): పద్మ శ్రీ అవార్డుకు ఎంపికైన మంద కృష్ణ మాదిగ అన్న కు శుభాకాంక్షలు.సామాజిక సమస్యలపై ఉద్యమ శంఖం పూరించి ఎస్సీ వర్గీకరణ సాధ నకు 30 ఏళ్లుగా పోరాడుతున్నారు. 1980లలో విద్యార్థిదశలోనే కుల వివక్షతపై పోరాటం ప్రారంభించారు. కొంతకాలం పీపుల్స్ వార్లో పనిచేశారు. తర్వాత అందులోంచి బయటకు వచ్చి దళిత ఉద్యమకారుడిగా మారారు.1997లో నారావారిపల్లె నుంచి హైదరా బాద్ వరకు 50రోజుల పాటు 1002 కిలోమీ టర్లు మహాపాదయాత్ర చేశారు. 2007 మేలో నిరవదిక నిరాహార దీక్ష చేశారు. నిరుడు ఆగస్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది.మంద కృష్ణ మాదిగ కు కేంద్రం ఇచ్చిన గౌరవం పద్మశ్రీ అని ఈ సందర్భంగా తెలియజేశారు..

## దేవినేని చంద్రశేఖర్ కు నివాళులర్పించిన శాసనసభ్యులు,ప్రభుత్వ విప్, తంగిరాల సౌమ్య



,ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల,(జనం రిపోర్టర్ ): కంచికచర్ల మండలం, కంచికచర్ల గొట్టుముక్కల రోడ్డులో మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు స్వగృహంలో జరిగిన వారి సోదరుడు దేవినేని చంద్రశేఖర్ మొదటి సంవత్సరీక కార్యక్రమంలో పలువురు తేదేపా నేతలతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## అధికారంలో అందరూ వస్తారు అధికారం లేనప్పుడు మొహం చాటేస్తారు

### అధికారం ఉన్న లేకపోయినా నాకు అండగా బాసటగా నిలిచిన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సోదరులకు అభినందనలు.ఎలక్ట్రిషన్ డే శుభాకాంక్షలు.

### : ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.




ఎన్టీఆర్ జిల్లా,నందిగామ, (జనం రిపోర్టర్ ): నందిగామ పట్టణం నెహ్రూ నగర్ నందు సోమవారం నాడు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ కార్యాలయం నందు ఎలక్ట్రిషన్ డే వేడుకలలో కూటమినేతలతో కలిసి పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఆనాడు ప్రతిపక్షంలో మాకు బాసటగా అండగా నిలచి సహాయ సహకారాలు అందించిన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సోదరుల సేవలు మరువలేనివి ప్రత్యేకంగా ఆనాటి ప్రతిపక్ష నేత ఈనాడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు నందిగామ విచ్చేసినప్పుడు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సోదరులు అందించిన సేవలు చిరస్మరణీయం. గత వైసిపి పాలనలో ఆ పాలకులు నిర్లక్ష్యంతో వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేసి చేసుకోవడానికి పనులు లేక పూట గడవని పరిస్థితి ప్రత్యక్షంగా చూశాము. గత ఐదేళ్ల పాలనలో అన్ని వ్యవస్థలను వాటి నిధులను దారి మళ్లించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారు. రాష్ట్రవ్యాప్తంగా గత ఐదేళ్ల కాలంలో ప్రజానీకం అనుభవించిన నరకయాతన నుంచి విముక్తి కొరకు ప్రతి ఒక్కరు కసిగా పనిచేసి ప్రజా ప్రభుత్వం కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరిగింది. నాన్న హయాం నుంచి కూడా ప్రైవేట్ ఎలక్ట్రిషన్లు అంటే ఆయనకు మక్కువ ఎక్కువ మీ సమస్యలన్నింటిపై దృష్టి పెడతాను ప్రత్యేకంగా మీరు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ భవనం కోరుకుంటున్నారు దీనిపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటానని తెలియజేశారు.

## 10 మంది హెడ్ కానిస్టేబుల్ లకు ఏఎస్ఐ లుగా , ఇద్దరు ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ లకు ఏఆర్ఎస్ఐ లుగా పదోన్నతి... పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది... పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 27. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 10 మంది హెడ్ కానిస్టేబుల్ లకు ఏఎస్ఐ లుగా , ఇద్దరు ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ లకు ఏఆర్ఎస్ఐ లుగా పదోన్నతి, పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ వారి కార్యాలయంలో అభినందించి, వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నాను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన



బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విధులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ , ఏఆర్ ఏ సి పి ప్రతాప్, ఆర్ ఐ మల్లేశం, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఎజెండాగా, ఇచ్చిన ప్రతి హామీని, మాటను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుంది రాష్ట్రాభివద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారు. ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,(జనం రిపోర్టర్ ): 'ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతోందని ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ నియోజకవర్గంలో పలు సిసి రోడ్ల ప్రారంభోత్సవం మరియు అభివృద్ధి పనులకు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. మండలంలోని చెరువుకొమ్ముపాలెం, కొత్త బెల్లంకొండ



వారి పాలెం, పెద్దవరం గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల క్రింద రూ. 35 లక్షల రూపాయల సీసీ రోడ్లు మరియు 193:00 లక్షల రూపాయలు కోనాయపాలెం (కాట్రేనిపల్లి – పెద్దవరం) బండిపాలెం గ్రామ తారు (బీటీ) రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని అనంతరం గ్రామంలో 17 లక్షల 50 వేల రూపాయల సి సి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. క్రక్స్ బయోటెక్ కంపెనీ వారి సహకారంతో కొత్త బెల్లంకొండ వారి పాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన మంచినీటి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ క్రమంలో మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకొచ్చిన క్రక్స్ యాజమాన్యం వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను అన్నివర్గాల ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఎజెండాగా, ఇచ్చిన ప్రతి హామీని, మాటను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు.

## కుల సంఘ భవనం నిర్మించి ఇవ్వాలని వినతి....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం: జనవరి 27. నేతకాని కులస్తులకు రెండు ఎకరాల స్థలంలో నేతకాని సంక్షేమ భవనం నిర్మించి, ఇవ్వాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నేతకాని కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్నల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ.. నేతకాని సమాజం రామగుండం కార్పొరేషన్ పరిధిలో పదివేల మందికి పైగా ఉన్నారని, ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందలేదని తెలిపారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేతకాని కులస్తులకు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నిర్వహించే ప్రజాసంఘాల కార్యక్రమాల్లో నేతకాని కులస్తులను కూడా భాగస్వాములు చేయాలని తెలిపారు. ప్రభుత్వం అన్ని కులాలకు సంక్షేమ భవనాలు నుంచి ఇచ్చినట్లే నేతకాని కులానికి కూడా సంక్షేమ భవనం నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామెర ప్రకాష్, నేతకాని సంఘం పెద్దపల్లి జిల్లా నాయకులు కుమ్మరి మల్లేష్, కామెర పద్మ, దుర్గం చిన్నక్క, మాదాసు సుధాకర్, బండారి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ లో తప్పులను సరి చేయండి

## పి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్(టి యు సి ఐ) ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం సోమవారం అమరచింత మార్కెట్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం హాజరై ప్రసంగించారు. .బీడీ కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ లో ఉన్న తప్పులను సరిచేయుటకు సులభమైన పద్ధతిలో చేయుటకు చర్యలు తీసుకోవాలని కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం నిర్లక్ష్యం వలన బీడీ కార్మికుల కు చాలా ఇబ్బందులు వస్తున్నాయని ఆరోపించారు. ఇకనుండైనా బీడీ యాజమాన్యం కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ సమస్యలు పట్టించుకోని అధికారుల దగ్గర మాట్లాడి తప్పోప్పులను సరిచేయాలనీ సూచించారు.లేనిపక్షంలో బీడీ కార్మికులందరిని తీసుకొని హైదరాబాద్ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయాన్ని నోటిఫికేషన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. దీనికి ఉమ్మడి జిల్లా లోని బీడీ కార్మికులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతి శీల బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జే ఎన్ దేవదానం వనపర్తి జిల్లా అధ్యక్షులు సామెలు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి అరుణ్ కుమార్, జిల్లా కార్యదర్శి సి రాజు మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కొండన్న, జిల్లా ఉపాధ్యక్షులు కోళ్ల వెంకటన్న, జిల్లా కోశాధికారి వెంకటేష్ గౌడ్, చంద్రన్న పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన...





రామగుండం: (జనం రిపోర్టర్ ):రామగుండం: జనవరి 27. రోడ్ భద్రత మాసోత్సవల సందర్భంగా పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు, పెద్దపల్లి లోని ఐటిఐ కళాశాల విద్యార్థులకు పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.... వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాల న్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదా లకు గురయ్యే అవకాశం ఉందన్నారు.విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పొందే అవకాశం ఉంటుంది. దీని వల్ల ఆ విద్యార్థి పెరిగి పెద్దయిన తరువాత ట్రాఫిక్ నిబంధనలు పాటించినట్లయితే భవిష్యత్లో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి ఇతర అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం అందజేత



రాజవొమ్మంగి, (జనం రిపోర్టర్ )::అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలోని రిపబ్లిక్ డే దినోత్సవాన్ని పురస్కరించుకుని రంపచోడవరంలో సబ్ కలెక్టర్ కల్పశ్రీ, ప్రాజెక్టు ఆఫీసర్ కట్టా సింహాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి చేతులు మీదుగా రాజవొమ్మంగి పి హెచ్ సి వైద్యాధికారిని డాక్టర్ సుష్మా కు విధి నిర్వహణలో అంకితభావంతో ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం మెమోంటోలు అందజేసారు ఈ సందర్భంగా ఆమెకు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది,ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు

## బిఆర్ఎస్ నాయకుల పై

## కాంగ్రెస్ నాయకుల దాడి సరైనది కాదు-మాజీ ఎంపీపీ జల్లిపల్లి




అశ్వరావుపేట(జనం రిపోర్టర్ ):అశ్వరావుపేట నియోజకవర్గం లోని చంద్రుగొండ మండలం బెండాల పాడు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ కార్యకర్తపై జరిపిన దాడి లో తీవ్రంగా గాయపడ్డ బిఆర్ఎస్ నాయకుడు నియోజకవర్గంలో ఎన్నడూ చూడని కొత్త పద్ధతులుగడిచిన బిఆర్ఎస్ పాలనలో ప్రశాంతంగా ఉన్న అశ్వారావుపేట లో రక్త పు రాజకీయం కాంగ్రెస్ నాయకులు నేర్పుతున్నారని,సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయటం కూ డా నేరమా గడిచిన 10 సంవత్సరా ల్లో ఇటువంటి సంఘటన ఎన్నాడు జరగలేదు.అలాగే కాంగ్రెస్ కార్యక ర్తలు ప్రతి దానికి 10 సంవత్సరాల్లో మీరు ఏమి చేసారు ఆని అడుగుతున్నారు.గత ప్రభుత్వం ఏమి చే యకుండానే మొన్న మూసి దగ్గరా కాళే చేసిన నిర్వాసితులకు ఇచ్చిన డబుల్ బెడ్రూం ఇళ్ళు కేసీఆర్ క ట్టించిన ఇళ్ళు కాదా మీ ప్రభుత్వం కట్టించినట్టు మీరు చెప్పుకుంటు న్నారు కానీ ప్రజలు అన్ని గమని స్తూనే ఉన్నారనీ ఈ సందర్భంగా తెలియజేశారు.అలాగే అధికారంమే శాశ్వతం కాదనీ ముందు ఇచ్చిన మాట ప్రకారం 6 పథకాలు అర్హులైన అందరికి అందజేయలని,అలానే ఇలాంటి దాడికి పాల్పడ్డ వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,మరల కార్యకర్త లపై తప్పుడు కేసులు నమోదు చేసిన ఎటువంటి దాడికి దిగిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించిన అశ్వారావుపేట మండల బీఆర్ఎస్ నాయకులు.ఈ కార్యక్రమంలో మా జీ ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి, జిల్లా అధికార ప్రతినిధి ఉపాధ్యా యుల సూర్యప్రకాశరావు ప్రకాష్ రావు,టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యవ రపు.సంపూర్ణ, జుజ్జూరపు శ్రీరామ మూర్తి చిప్పనపల్లి బజరయ్య తా ళం సూరిమోటూరి.మోహన్,చరణ్, తగారం.హరి తదితరులు పాల్గొ న్నారు.

## కాళేశ్వరం జోన్ క్రీడాకారులకు ట్రాక్ సూట్స్ పంపిణి చేసిన సీపీ.....







రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 27. కరీంనగర్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు కోసం కాళేశ్వరం జోన్ తరపున ప్రాతినిధ్యం వహించడం కోసం ఎంపికైన క్రీడాకారులకు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పోలీస్ అధికారులతో కలిసి ట్రాక్ సూట్స్ అందచేసారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...ఈ క్రీడల్లో పాల్గొనే ప్రతి క్రీడాకారులు తప్పకుండ నేను మెడల్ సదిస్తాను అనే బలమైన నమ్మకం,పట్టుదలతో పోటిలలో పాల్గొనాలి అని సూచించారు. కాళేశ్వరం జోన్ తరుపున రాష్ట్ర స్థాయిపోటీలలో పాల్గొని అక్కడ కూడా కాళేశ్వరం జోన్ కు అత్యధిక పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డిసిపి చేతన, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, కాళేశ్వరం జోన్ కి ఎంపికైన క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి పనిలో అవినీతి తిమింగలాలు !

## చోద్యం చూస్తున్న అధికారులు

### దారి తప్పుతున్న ప్రజాధనం క్షేత్ర పర్యటనకు రాని అధికారులు



నార్పల / జనవరి 27 (జనం రిపోర్టర్): దేశంలోని ప్రతి పేదవాడికి ఉపాది కలిగించాలన్న ఉద్దేశ్యంతో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 2006 వ సంవత్సరంలో నార్పల మండలంలోని బండ్లపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ పని ద్వారా పేదలందరికీ ఉపాధి కల్పించాలన్న మంచి ఉద్దేశ్యంతో అడుగులు వేస్తుంటే, అందుకు భిన్నంగా ఉపాధి హామీ పని ద్వారా నార్పలలో కొంతమంది అవినీతి తిమింగలాలు పుట్టుకురావడం విశేషం . అడంగల్ లో లేని సర్వే నెంబర్ మీద ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయంటే అధికారులు పనులు చేపించే వారికి ఎంత అందదండలుగా ఉన్నారంటే సగటు ప్రజలు గమనించాలి. ఉపాధి హామీ పని ఎలా జరుగుతందంటే కూలీలు 200 లేదా 350 మంది పనికి వెళితే దాదాపుగా 850 మందికి పైగా పనికి వచ్చినట్లు ఎన్ యమ్ యమ్ ఎస్ పోర్టల్ నందు నమోదౌతుంది. అదేమిటని అధికారులను ప్రశ్నిస్తే ఆకాశం వైపు చూస్తుండటం గమనార్హం. వారంలో లక్షల్లో అవినీతి జరుగుతుంటే అధికారులు చోద్యం చూస్తూ ఉండటం విశేషం. ఒక్కరోజు కూడా క్షేత్ర పర్యటనకు అధికారులు వెళ్ళడం లేదంటే ఇందులో "ఇచ్చింది తీసుకో వచ్చింది దాచుకో "అన్నట్లు ఉంది సంబంధిత అధికారుల వైఖరి. ప్రజాధనం లక్షల్లో దుర్వినియోగం జరుగుతుంటే అధికారులు మాత్రం "నిమ్మకు నీరెత్తినట్లు" ఉంటున్నారని కొందరి కూలీలు మల్లగుల్లాలు పడుతున్నారు. ఉపాధి హామీ పనిలో జరుగుతున్నపనిని పర్యవేక్షించమని అధికారులకు తెలిపినా కూడా సంబంధిత అధికారులు పర్యవేక్షణకు రాకపోవడం గమనార్హం. ( ఉపాధి హామీ పనిలో జరుగుతున్న అవినీతి గురించి తరువాత రోజు సంచికలో )

## జీవితమంతా ఒక సంకల్పంతో,

## తన జాతి అభ్యున్నతి కోసం పోరాడిన వ్యక్తి అన్న మందకృష్ణ మాదిగ.

### ఇంతింతై వటుడంతై అయన చేసిన పోరాటం కేంద్ర ప్రభుత్వం వరకు వెళ్లి సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం నిజంగా మన జాతి గర్వించదగిన విషయం. : ఏపీ ప్రభుత్వ, విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా,నందిగామ(జనం రిపోర్టర్ ):నందిగామ పట్టణం గాంధీ సెంటర్ నందు సోమవారం నాడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డుకు ఎంపిక కావడంతో ఎమ్మార్పీఎస్ మరియు కూటమి నేతలతో కలిసి కేక్ కట్ చేసి మందకృష్ణ మాదిగ కు శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. మన జాతి అభ్యున్నతి కోసం పోరాడిన వ్యక్తి అన్న మందకృష్ణ మాదిగ గతంలో అన్న పోరాటాలు చేసినప్పుడు ఆనాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అమలుపరచగా దాదాపుగా 25 వేల



మంది ఉద్యోగాలు పొందారు. దానికి కృషి వెనక అన్న మందకృష్ణ మాదిగ ఉంటే దాని పాటించిన ఘనత చంద్రబాబు నాయుడు కు దక్కింది కాలక్రమేనా అది మరుగున పడడంతో ఎన్ని ఎదురు దెబ్బలు తగిలిన అన్న తన పోరాటాలను చాలించకుండా కొనసాగిస్తూనే వచ్చారు. దాని ప్రతిఫలితమే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. గత కొన్ని రోజులు నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి దీనిపై చర్చించడం జరిగినది. అన్న మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ వరించడం మన జాతి మొత్తం సాగౌరవంగా తలెత్తుకునేలా చేసిందని అనడంలో ఎటువంటి సందేహం లేదు అన్న ఆశయాలను కొనసాగిస్తూ మనమందరం పోరాట ఫలాలను చక్కగా వినియోగించుకోవాలని అన్న మందకృష్ణ మాదిగ కు హృదయపూర్వక శుభాకాంక్షలు.

## అర్జీల పరిష్కార నాణ్యతలో జిల్లాను నెం.1లో నిలపండి

## మండల, డివిజన్ స్థాయిలోనూ గ్రీవెన్స్ డేను సమర్థవంతంగా నిర్వహించండి

### జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 145 అర్జీలు : కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,(జనం రిపోర్టర్ ): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)కు వచ్చే అర్జీల పరిష్కార నాణ్యతలో జిల్లాను నెం.1లో నిలిపేందుకు అధికారులు నిబద్ధతతో కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి పి.జ్యోతి తదితరులతో కలిసి ప్రజల నుంచి



145 అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 56, పురపాలక పట్టణాభివృద్ధికి 30, పోలీస్ శాఖకు 9 అర్జీలు వచ్చాయి. పంచాయతీరాజ్, సర్వే విభాగాలకు ఏడు చొప్పున, విద్యాశాఖకు సంబంధించి 6 అర్జీలు వచ్చాయి. ఉపాధికల్పన 5, ఆరోగ్యం 4, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం 3, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 3 అర్జీలు రాగా వ్యవసాయం, ఏపీఎస్ఆర్టీసీ, పౌర సరఫరాలు, ఇరిగేషన్‌కు రెండు చొప్పున అర్జీలు అందాయి. అదేవిధంగా ఏపీసీపీడీసీఎల్, సహకార, డీఆర్డీఏ, గృహ నిర్మాణం, పరిశ్రమలు, ఇంటర్మీడియెట్ విద్య, సాంఘిక సంక్షేమం శాఖలకు సంబంధించి ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల విశ్వాసం చూరగొనేలా దరఖాస్తులను పరిష్కరించేందుకు అధికారులు కృషిచేయాలన్నారు. గడువులోగా అర్జీని పరిష్కరించడంతో పాటు నాణ్యంగా పరిష్కరించడం కూడా అత్యంత ప్రధానమని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు లాగిన్‌లో ఉన్న అర్జీలతో పాటు డ్యాష్‌బోర్డులోని స్థితిగతులను పరిశీలించాలని సూచించారు. డివిజనల్, మండలస్థాయిలోనూ గ్రీవెన్స్‌డేను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

### స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రపై ప్రత్యేక దృష్టిపెట్టండి:

గ్రామీణ, పట్టణ ప్రాంత అధికారులు స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర లక్ష్యాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల ఉత్పాదకత పెంచేందుకు ఎంపీడీవోలు కృషిచేయాలని ఆదేశించారు. వారంలోగా అన్ని కేంద్రాలను తనిఖీ చేసి, ఆయా కేంద్రాల్లో వర్మీ కంపోస్టు తయారీ సమర్థవంతంగా జరిగేలా చూడాలన్నారు. మునిసిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగ నిషేధం, తడిచెత్త పొడిచెత్తను వేరుచేయడం, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై భాగస్వామ్య పక్షాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. నిబంధనల ఉల్లంఘనలకు తీసుకునే చర్యలను కూడా స్పష్టంగా వివరించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.(డీఐపీఆర్వో, ఐ అండ్ పీఆర్, ఎన్‌టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

## అంగన్వాడీ సహాయకులకు నియామక పత్రాలు అందజేత: ఎమ్మెల్యే ఎం శిరీషా విజయభాస్కర్



రాజవొమ్మంగి,రంపచోడవరం జనవరి 27 జనం రిపోర్టర్:సాక్షం అంగన్వాడీ కింద రంపచోడవరం డివిజన్ లో కొత్తగా ఏర్పడిన 39 కొత్త అంగన్వాడీ కేంద్రంలకు గాను 37 మందికి అంగన్వాడీ సహాయకులకు సోమవారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి చేతుల మీదుగా వారికి నియామక పత్రాలను ఇవ్వడమైనది సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాక్షం అంగన్వాడి,పోషణ్ 2.0, పిల్లలు,గర్భిణీ స్త్రీలు,బాలింతలకు పోషకాహారం ఆరోగ్యాన్ని మెరుగుపరిచే కార్యక్రమని అన్నారు.ఈ కార్యక్రమం అంగన్వాడీ కేంద్రాల నెట్వర్క్ ద్వారా అమలు చేయబడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు ఎం విజయభాస్కర్,సీడిపివో లు సంధ్యా రాణి,లక్ష్మి ప్రసన్న,పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్,మాజీ మండల అధ్యక్షులు ఆడబాల బాపిరాజు,బిజెపి నాయకులు వీరబాబు,జనార్ధన్,కారు లక్ష్మి,పెంటమ్మ,సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం సందర్భంగా ప్రటిష్ట బందోబస్తు ఏర్పాటు. పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 27.మంగళవారం జిల్లా పరిషత్ పాఠశాల జ్యోతి నగర్, ఎన్టిపిసి లో జరిగే ఎన్టిపిసి నూతన 2400 మెగావాట్ల కొత్త ప్లాంట్ నిర్మాణం కోసం ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం కార్యక్రమం ఉన్నందున, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ తెలిపారు. రేపటి కార్యక్రమం సందర్భంగా కాజీపల్లి ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి సిపి భద్రతారమైన సూచనలు ఇవ్వడం జరిగింది. మొత్తం 785 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఏసీపీలు -05, సీఐ లు -25, ఎస్ఐ లు -48, మహిళా ఎస్సై-13, ఏ ఎస్ ఐ,



హెడ్ కానిస్టేబుల్ 58, కానిస్టేబుళ్లు-393, మహిళా కానిస్టేబుళ్లు-145, హోంగార్డ్స్ 62, మహిళా హోంగార్లు 35 మంది మొత్తం 785 మందితో పోలీసు అధికారులు సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిపి తెలిపారు. సమావేశం ప్రాంతం, డయాస్, పార్కింగ్ ప్రాంతాల వద్ద



ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇచ్చారు. పోలీసు బందోబస్తును సెక్టార్లుగా విభజించి డిఎస్పి, ఎసిపి లు ఇంచార్జీ లుగా బారి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పికప్ పార్టీ లు, పెట్రోలింగ్ పార్టీలు, ట్రాఫిక్ డైవర్షన్, పికేటింగ్, బిడి టీమ్స్ మొదలగు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని, ముఖ్యంగా సమావేశం ప్రాంతంలో సెక్టర్ ల వారిగా ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారులకు సమాచారం అందించాలి, సమావేశం కు హాజరు అయ్యే ప్రతి ఒక్క అధికారి భద్రత మన బాధ్యత. ప్రతి ఒక్కరి తో మర్యాదగా ప్రవర్తించాలి, ఏదైనా సమస్య సృష్టిస్తే వీడియో రికార్డింగ్ చేయాలి. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన , స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎసిపిలు, సీఐ లు, ఎస్ఐ లు బందోబస్త్ హాజరైన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట కచ్చితంగా అమలు చేస్తుంది..!! నవాబుపేట్ మండల సీనియర్ నాయకుడు మాలీష్ మల్ల రెడ్డి..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ (జనం రిపోర్టర్ ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలు ప్రారంభోత్సవాల్లో భాగంగా చేపట్టిన నవాబుపేట్ మండలంలోని దాతాపూర్ గ్రామంలో నిన్న ఈ యొక్క పథకాలు ప్రారంభోత్సవం చేయడం జరిగింది . దీనిలో బాగంగా దాదాపూర్ గ్రామరైతుల అకౌంట్లోకి ఒక ఎకరాకు 6000 రూపాయల చొప్పున జమ చేసింది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట కచ్చితంగా అమలు చేస్తుందని. వీటితో మిగతా పథకాలు అమలు చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆర్గారంటీలను అతి త్వరలో పథకాలను అమలు చేయాలని మల్లారెడ్డి తెలిపారు.నవాబుపేట్ మండలం దాదాపూర్ సీనియర్ నాయకుడు అయినటువంటి మాలిష్ మల్లారెడ్డి అన్నారు. దాదాపూర్ గ్రామ రైతుల అకౌంట్ లో డబ్బులు వేయడం ధన్యవాదాలు తెలిపారు వాటితో పాటు రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలను కూడా మాకు చేయాలని ఇచ్చిన 4 పథకాలను అమలు చేయాలనిచిట్టి గద్ద రైల్వే స్టేషన్ మహమ్మద్ ఖదీర్, మాజీ ఉపసర్పంచ్ రమేష్ తెలంగాణ రాష్ట్రప్రభుత్వా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ప్రతేక ధన్యవాదాలు తెలిపారు.



## రాజవొమ్మంగి సర్వసభ్య సమావేశం వాయిదా

రాజవొమ్మంగి, జనవరి 27 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో మంగళవారం ఎంపిడిఓ కార్యాలయం వద్ద సర్వసభ్య సమావేశం జరగాల్సి ఉండగా ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని రాజవొమ్మంగి ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు మీడియాకు వెల్లడించారు మండల ప్రజాప్రతినిధులు, అధికారులు గమనించగలరని ఆయన కోరారు

## తెలంగాణ ప్రాజెక్టు మూలంగా కాలుష్య కోరల్లో చిక్కుకున్న మాతంగి కాలనీని తరలించాలని జిల్లా కలెక్టర్, పర్యావరణ అధికారికి సిపిఎం వినతి...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం :జనవరి 27. సోమవారం సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ,పార్టీ ప్రతినిధులు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ని తన కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించి, ఎన్టిపిసి తెలంగాణ ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతం మాతంగి కాలనీని సురక్షిత ప్రాంతానికి తరలించడానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడం



జరిగింది. అంతేకాకుండా రామగుండం రీజన్ పర్యావరణ అధికారి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కి, ఎన్టిపిసి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, ఎన్టిపిసి రామగుండం, తెలంగాణ ప్రాజెక్టుల చీఫ్ జనరల్ మేనేజర్ కి, రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కి, పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీకృష్ణ లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులు ఎన్ బిక్షపతి, సీపెల్లి రవీందర్, సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ సభ్యులు గీట్ల లక్ష్మారెడ్డి, కాదాసి మల్లేష్ లు మాట్లాడుతూ, ఎన్టిపిసి కాంపౌండ్ ను ఆనుకొని ఎఫ్సీఐ రోడ్డులో ఉన్న మాతంగి కాలనీలో సుమారు 150 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. రామగుండం ప్రాజెక్టు విస్తరణలో భాగంగా తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్ (2%ఴ800=%1600మె.వా.) నిర్మాణం ప్రారంభమైనప్పటి నుండి ఈ కాలనీవాసులకు కష్టాలు మొదలైనాయి. ఈ ప్లాంట్ నిర్మాణ సమయంలోను, విద్యుత్తు ఉత్పత్తి ప్రారంభమైనప్పటి నుండి ఈ కాలనీవాసుల జీవితాలు దుర్భలమైనాయి. నివాసయోగ్యంగా లేని పరిస్థితులు దాపురించాయి. వారి ఇండ్లు, లోగిల్లు బొగ్గు, దుమ్ము, ధూళితో, బూడిదతో నిండిపోతున్నాయి. బొగ్గు రవాణా చేసే కన్వేయర్ బెల్టులు నడుస్తున్నంతసేపు సైరన్, యంత్రాల శబ్దాలతో కంటి నిండా నిద్ర పోలేకపోతున్నారు. ఈ కలుషిత గాలి, నీరు, శబ్దాల కాలుష్యాల మూలంగా ఊపిరితిత్తుల వ్యాధులు, గుండె జబ్బులు, క్యాన్సర్, ఆస్తమా వంటి రోగాల బారిన పడుతున్నారు. ఇలాంటి దుర్భలమైన పరిస్థితులలో నివసిస్తున్న వారికి ఈ ప్రాంతంలోనే మరో (3%ఴ800=% 2400 మె.వా.) మూడు విద్యుత్తు యూనిట్లను స్థాపిస్తే బ్రతకలేని పరిస్థితులు ఏర్పడతాయి.తమరు చొరవ తీసుకొని కాలుష్య కూరలలో ఇరుక్కున్న ఈ కాలనీని ఇక్కడి నుండి సురక్షిత ప్రదేశానికి తరలించి, ఆర్%ఢ%ఆర్ ప్యాకేజీ కింద తగిన నష్టపరిహారం చెల్లించి, ప్రత్యామ్నాయంగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి, ఇండ్లు నిర్మించి ఎన్టిపిసి ఇచ్చేలాగా చర్యలు తీసుకోవాల్సిందిగా వాళ్లని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్స్ ఎన్ బిక్షపతి, సీపెల్లి రవీందర్, సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ సభ్యులు గీట్ల లక్ష్మారెడ్డి, కాదాసి మల్లేష్ లు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరం కరపత్రాలను విడుదల చేసిన ఎమ్మెల్యే



వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శృతిలయ కల్చరల్ అకాడమీ వేసవి శిక్షణ శిభిరాలను ఏప్రిల్ 25 నుండి మే 25 వరకు, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలోని 6వ తరగతి నుండి 8 వ తరగతి విద్యార్థులను ఎల్ ఎల్ లాజిక్ లాంగ్వేజ్ లైఫ్ స్కిల్స్ లలో మరియు కల్చరల్, కార్యక్రమాలలో 30 రోజుల పాటు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ లను అదజేస్తారు, ఈ వేసవి శిక్షణ శిభిరం యొక్క కరపత్రాలను మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇంచార్జి బాలకృష్ణ,నారాయణపేట జిల్లా ఇంచార్జి పవన్ కళ్యాణ్, తులసి రాజ్ యాదవ్ నల్లగొండ శ్రీనివాసులు పరమేష్ రహమతుల్లా పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఆరోగ్య పరిరక్షకుడి గా కోమటి భాస్కరరావు



**ఏలేశ్వరం,(జనం రిపోర్టర్ ):కాకినాడ జిల్లా ఉత్తమ ఆరోగ్య పరిరక్షకుడిగా కోమటి భాస్కరరావు కు అవార్డు లభించింది. ఈ మేరకు కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో, 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డిఎం అండ్ హెచ్ ఓ ఎం జె నరసింహ నాయక్ చేతులమీదుగా గెద్దనాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య విస్తరణ అధిగారి గా పనిచేస్తున్న కె భాస్కర్ రావు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కోమటి భాస్కరరావు మాట్లాడుతూ వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తే అవార్డులు వాటి అవే వస్తాయన్నారు. మన విధి నిర్వహణలో ఏ ప్రాంతమైన అక్కడ ప్రజలతో మమేకమై నాడు వారు తనని సొంత బిడ్డలా చూసుకుంటారని తెలిపారు. తాము నిర్వహించే వృత్తి లో భాగంగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి ఆరోగ్య పరిరక్షణకై సంబంధించిన సూచనలు సలహాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను నేర్పడం ద్వారా ప్రజలకు మరింత చేరువవుతామన్నారు. ఈ అవార్డు రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. సోమవారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ పి సరిత (పెద్దాపురం డివిజన్) గెద్దనాపల్లి ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యురాలు సిహెచ్ జ్యోతి మణిమాల, వైద్యులు ఎస్ అభిషేక్. హెల్త్ సూపర్వైజర్ ఎస్వీ రమణ కార్యాలయం సిబ్బంది భాస్కరరావును అభినందించారు.**

## : విద్యారంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పే యూజీసీ ముసాయిదా నిబంధనలు తక్షణమే రద్దు చేయాలి.... ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం.....




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 27. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా, జిల్లా సమితి ఆధ్వర్యంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల ముందు విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తికి విఘాతం కలిగించే యూజీసి గైడ్లైన్స్ ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ప్లా కార్డులతో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ.. ఫెడరల్ హక్కులను కాలరాసే, ప్రభుత్వ యూనివర్శీటీలను మూసివేసే కుట్రలకు యూజీసీ తెరలేపిందని, వైస్ ఛాన్సలర్ లను గవర్నర్లకు కట్టబెట్టే నిర్ణయాని వెనక్కి తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. భారత దేశ ఉన్నత విద్యారంగంలో ప్రమాదకరమైనదిగా ఈ ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. విద్యను మరింత కేంద్రీకరణ, కార్పోరేటీకరణ ,కాషాయికరణ చేసే దిశగా బీజేపీ పునుకుంటుందని ఆయన అన్నారు. నూతన విద్య విధానం 2020 లో భాగంగా తీసుకొని వస్తున్నా ఈ ప్రతిపాదనలను ఫెడరిజం ప్రాధమీక సూత్రాలను ఉల్లంఘిస్తూ, రాజ్యంగం మూల సూత్రాలను బలహీనం పరిచే విధంగా ఈ ప్రతిపాదనలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ విద్య విధానాలను వ్యతిరేకిస్తున్న రాష్ట్ర లలో ఇది బలవంతంగా అమలు చేసే కుట్రకు బి జేపీ తెరలేపింది అన్నారు.బిజెపి ప్రభుత్వం నిబంధనలతో ఇండియన్ నాలెడ్జి సిస్టమ్స్( ఐకేఎస్ ) ప్రమోట్ చేయలని పేరుతో రాష్ట్రల జాబితా లో విద్య ఉండడం అవసరం అనే దానికి ఉదాహరణ, తమిళనాడు కేరళ రాష్ట్ర ల విద్య పై చేస్తున్న కృషి నిదర్శనం అన్నారు.రాష్ట్ర ల పై గవర్నర్లో విద్య వ్యవస్థ పై ఎంత దాడి జరుగుతుందో చూస్తున్నాం రాష్ట్రలు తమ ప్రత్యేక సామజిక రాజకీయ సాంస్కృతిక ఆర్థిక అంశాలను అనుగుణంగా విద్య విధానాలను రూపొందిచుకోవడం ప్రాముఖ్యతను రాష్ట్రలను నొక్కి చెప్తున్నాయని,యూజీసీ ముసాయిదా పేరుతో తీసుకుంటున్న చర్యలు, పరిపాలన పరమైన సమస్య కాదని ఇది భారత రాజ్యాంగ నిర్మాణం పై దాడి అని ఆయన అన్నారు. భారతదేశంలో విశ్వవిద్యాలయాల సైదాంతిక నియంత్రణ కార్పొరేట్ శక్తులు లాభదయాక సాధనగా హిందుత్వ ప్రచార సాధనలాగా మారకుండా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉన్నత విద్యను వాడుకునేందుకు విద్య వేతలు, విద్యార్థులు యూజీసీ ముసాయిదా మార్గదర్శకాలకు వ్యతిరేకంగా ఉద్యమించడానికి విద్యార్థులు సమయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అర్నకొండ సాయి ఆజాద్, రామగుండం నగర కార్యదర్శి ఎల్కపెల్లి సురేష్, నగర అధ్యక్షుడు మాతంగి సాగర్, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.


## సమాచార హక్కు రక్షణ చట్టం 2005 క్యాలెండర్ ఆవిష్కరణ




వరంగల్ ((జనం రిపోర్టర్ ):సమాచార హక్కు రక్షణ చట్టం-2005 రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి చందమల్ల సుధాకర్, రాష్ట్ర కమిటీ ఆర్గనైజర్ విద్యాసాగర్, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు చిలువేరు కరుణాకర్ సూచనల మేరకు వరంగల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ మేడిపల్లి సుధాకర్, వరంగల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెపు ప్రణీత్ ఆధ్వర్యంలో నల్లబెల్లి మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ముప్పు కృష్ణ క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రాజేష్, ఆర్ ఐ లు కార్తీక్, ప్రసాద్ , సీనియర్ అసిస్టెంట్ సలీం ,నర్సంపేట వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిలి మోహన్, డివిజన్ యూత్ ప్రెసిడెంట్ భూక్య నాగరాజు, నల్లబేల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలపవన్, డివిజన్ అధ్యక్షులు సిహెచ్ విజేందర్, డివిజన్ కార్యదర్శి రోట్టే సురేష్, మండల అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి గండు శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు, సీనియర్ పాత్రికేయ మిత్రులు, ఇంగోళి అశోక్ రావు, ఎండిచాంద్ పాషా, శీను, మాజీ సర్పంచ్ రాజారాం, సట్ల శీను తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.


## రీజనల్ రింగ్ రోడ్ చుట్టూ రైల్వే లైన్..!!

**రీజనల్ రింగ్ రోడ్‌తో హైదరాబాద్‌ను మరింతగా విస్తరించాలన్న ఆలోచనలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మరో ఆలోచన చేస్తోంది. ట్రిపుల్ ఆర్ చుట్టూ రీజినల్ రింగ్ రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించిన అంశాన్ని తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది..!!**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ): రీజినల్ రింగ్ రోడ్ రైల్ ప్రాజెక్టును సైతం చేపడితే ఒకే సమయంలో వేగంగా పనులు పూర్తి అవుతాయని కేంద్రమంత్రి ఆర్ఆర్ఆర్ చుట్టూ రీజినల్ రింగ్ రైల్వే లైన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించాలని ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు.రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో పాటు రీజినల్ రింగ్ రైల్ ప్రాజెక్టును సైతం చేపడితే ఒకే సమయంలో వేగంగా పనులు పూర్తవుతాయని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. రీజినల్ రింగు రోడ్డు, రీజినల్ రింగ్ రైలుతో తెలంగాణ రాష్ట్రం 60 శాతం పట్టణీకరణ జరుగుతుందని అది గేమ్ ఛేంజర్ అవుతుందని భావిస్తున్నారు. హైదరాబాద్ చుట్టూ 200 కిలోమీటర్ల పరిధిలో పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని అంచనా వేస్తున్నారు.రీజినల్ రింగ్ రైల్వే లైను ఏర్పాటైతే తెలంగాణకు ఆటోమొబైల్, ఈవీ వాహన తయారీ పరిశ్రమలు భారీగా వచ్చే అవకాశం ఉంది. ఈ మార్గంపై సర్వే చేపట్టాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇప్పటికే ఆదేశించారని కిషన్ రెడ్డి చెబుతున్నారు. , డీపీఆర్ రూపకల్పనతో పాటు స్థల నిర్ధారణ తుది సర్వే చేయడానికి రైల్వే శాఖ 13.95 కోట్లను కేటాయించింది. మొత్తం 340 కిలోమీటర్ల మేర నిర్మాణం జరుపుకుంటున్న ఆర్ఆర్ఆర్ పరిసరాల్లో భూముల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ఇక ఇప్పుడు ట్రిపుల్ ఆర్ చుట్టూ రీజినల్ రైల్ ప్రాజెక్టు ప్రతిపాదనతో రియల్ ఎస్టేట్ మంరింతగా పుంజుకుంటుందని రియాల్టీ రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## కన్నాల లో జనవరి 28 మంగళవారం రోజున ఉచిత గుండె వ్యాధులు మరియు కంటి వైద్య శిబిరం....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 27. పాలకుర్తి కన్నాలలో గ్రామ పంచాయతీ ఆవరణలో గుండె వ్యాధులు, కంటి వ్యాధుల పై ఈ నెల 28 మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం తొగరి తిరుపతి ఆధ్వర్యంలో... లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు, నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో, మెడ్ కవర్ ఆసుపత్రి, శరత్ మ్యాక్సీ విజన్ కరీంనగర్ వారి సౌజన్యంతో నిర్వహిస్తామన్నారు. మధుమేహం ,బీపి, ఇసీజీ, గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా గుండె ఆపరేషన్లు, కంటిలో పొరలు ఉన్నవారిని పరీక్షించి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారని వివరించారు.ఈ సదవకాశాన్ని కన్నాల, పరిసర గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు 9177781444 ఫోన్ ద్వారా తొగరి తిరుపతి ని సంప్రదించలని కోరారు.

## ఉత్తమ గ్రంథపాలకునిగా ఏలేశ్వరం లైబ్రేరియన్ కవి కొండల



ఏలేశ్వరం(జనం రిపోర్టర్ ):ప్రత్తిపాడు నియోజవర్గం, ఏలేశ్వరం పట్టణంలోని స్థానిక ఉప గ్రంథాలయంలో తృతీయ శ్రేణి గ్రంథ పాలకునిగా పనిచేస్తున్న కవికొండల సత్యనారాయణ, ఉత్తమ గ్రంథపాలకునిగా ఎంపికయ్యారు. కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్న ఆయనను, జిల్లా కలెక్టర్ అభినందించారు. ఉత్తమ లైబ్రేరియన్ గా అవార్డు అందుకున్న కవికొండల సత్యనారాయణ 1997 లో లింగంపర్తి ఉప గ్రంథాలయంలో లైబ్రేరియన్ గా జాయిన్ అయ్యారు. ఈ ఉద్యోగంలో ఈయన చేసిన సేవలు వరుసగా, లింగంపర్తి గ్రంథాలయ భవనం నిర్మాణం కొరకు కృషి చేయుట, మరియు ఏలేశ్వరం గ్రంథాలయ భవనం నిర్మాణం కొరకు కృషి చేయుట, పోటీ పరీక్షల కొరకు పాఠకులు కోరిన పుస్తకాలు అందించుట, ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించి, విద్యార్థులను ప్రోత్సహించుట, పర్యావరణము కొరకు గ్రంథాలయ పరిసరాలలో మొక్కలు నాటించుట, మొదలగు కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆయన ఈ అవార్డుకి అర్హులయ్యారు. ఉత్తమ గ్రంథపాలకునిగా ఎన్నికైన కవికొండల సత్యనారాయణ ను,జిల్లా గ్రంథాలయ సంస్థ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సంయుక్త కార్యదర్శి,మరియు సీనియర్ జర్నలిస్టు అయిన చిలకమర్తి సాయి ప్రసాద్ తో పాటు, స్థానికులు, పాఠకులు మరియు నాయకుల తో సహా పలువురు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డివి రాఘవులకి మద్దత్తు

### కాంట్రాక్టు లెక్చరర్స్ 475 అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యం గొర్ల మాణిక్యం



ఏలేశ్వరం, (జనం రిపోర్టర్ ):అధ్యాపక,ఉపాధ్యాయ,ప్రజా సంఘాలు బలపరిచిన ఉభయగోదావరిజిల్లాల పట్టభద్రుల పిడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డి వి రాఘవులకే తమ మద్దత్తని కాంట్రాక్టు లెక్చరర్స్ 475 అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యం గొర్ల ప్రకటించారు.ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.దశాబ్దాలుగా ఉపాధ్యాయుడిగా సేవలందించి అనేక రకాల సమస్యల పై ఉద్యమాలు,పోరాటాలు చేసిన వ్యక్తి రాఘవులు అన్నారు.కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు,నిరుద్యోగులు,సామాజి క సమస్యల పట్ల అవగాహన,సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం చట్టసభల్లో గొంతెత్తి గట్టిగా మాట్లాడగలిగే పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవులుకి ఉభయగోదావరిజిల్లాల పట్టభద్రులు పట్టం కట్టాలని కోరారు.ఇటీవల జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొర్రా గోపీమూర్తిని గెలిపించినట్టుగానే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.


## జిల్లా లో మున్సిపాలిటి పాలక మండలి కాల పరిమితి ముగిసినందున రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో ఉండే నాలుగు మున్సిపాలిటీలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుదీర్ ను ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగింది



వికారాబాద్ జిల్లా (జనం రిపోర్టర్ ):పరిధిలోని నాలుగు మున్సిపాలిటీలకు కలెక్టర్ కార్యాలయం నుండి ప్రత్యేక అధికారిగా సుదీర్ ను నియమించిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయము తన చాంబర్ లో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ని కలిసి పూల మొక్క అందజేసి అభినందనలు తెలిపారు.

## 50 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన పచ్చారి సూర్య ప్రసాద్





ఏలేశ్వరం,(జనం రిపోర్టర్ ):కాకినాడ జిల్లా, ప్రత్తిపాడులో 10 సంవత్సరాల క్రితం కార్మిక సంఘ నాయకులు పత్రి రమణ స్థాపించిన మదర్ థెరిసా సంక్షేమ సేవా సంఘం ద్వారా ప్రముఖ వ్యాపారవేత్త పచ్చారి సూర్యప్రసాద్ వారి కుమార్తెలు హరిత,సుస్మితలతో కలిసి సుమారు 50 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పత్రి రమణ మాట్లాడుతూ గతంలో మదర్ థెరిసా సంక్షేమ సేవా సంఘం ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టామని,మళ్లీ ఇప్పుడు ప్రతి నెల దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని,పునఃప్రారంభించిన ఈ కార్యక్రమానికి మొదటగా శ్రీకారం చుట్టిన పచ్చారి సూర్య ప్రసాద్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని,మినర్వా కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ జోషి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నాలకోట శ్రీను మాట్లాడుతూ పేద ప్రజలకు మదర్ థెరిసా సంక్షేమ సేవా సంఘం ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాల్లో తాము పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గుడాల మరియదాసు,జెడ్డా రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ చేతుల మీదగా

### ఏబి న్యూస్ టీవి నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):వికారాబాద్ జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సోమవారం నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో కే నారాయణ రెడ్డి చేతుల మీదగా వికారాబాద్ ఏబి న్యూస్ వికారాబాద్ జిల్లా పాత్రికేయులు బేగారి రాజు సమక్షంలో ఏబీ న్యూస్ ఛానల్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి మాట్లాడుతూ వార్తల సేకరణలో ముందుంటూ నిత్యం ప్రజలకు అన్ని విషయాలను వేగంగా చేరవేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ సమాజ శ్రేయస్సు కోరి వివిధ విభిన్న కథనాలను ప్రచారం చేస్తూ ప్రతి ఒక్కరిలో సామాజిక స్పృహను కలిగించేలా కృషి చేస్తూ సమ సమాజ నిర్మాణానికి పాటుపడుతున్న ఏబి న్యూస్ ఛానల్ ప్రతి సంవత్సరం ప్రజల ఆదరణను పెంపొందించుకుంటూ పోతున్న మాదిరిగానే ఈ సంవత్సరం 2025 మీడియా రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకునేలా ప్రజా ఆదరణతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ఏబీ న్యూస్ ఛానల్ అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఏబి న్యూస్ ఛానల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా వివిధ పత్రికల పాత్రికేయులు ప్రశాంత్ కుమార్, కుమార్, ఆనంద్, ఎం కృష్ణ, శ్రీనివాస్, చంద్రశేఖర్, కృష్ణ మరియు ఎస్పీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి సిఐని ఘనంగా సన్మానించిన నాయి బ్రాహ్మణులు




మెట్‌పల్లి, (జనం రిపోర్టర్ ):కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికైన మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డిని నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముత్యాల రమేష్, పగడాల మహేష్, చిట్యాల సత్యనారాయణ, పసునూరి ఆనంద్, కొదురుపాక నడిపి ముత్తయ్య, సమ్మెట గంగాధర్, రాచకొండ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సింహగిరి పై మువ్వల జెండాను ఆవిష్కరించిన యువకులు....




మడకశిర జనం రిపోర్టర్:-76వ గణతంత్ర దినోత్సవము వేడుకలు ఘనంగా మడకశిర సింహగిరిపై ఏడవ మరియు 17వ వార్డు యువకులు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మడకశిర పట్టణానికి ఆహ్లాదానికి కన్పించే మడకశిర కోటపై జాతీయ జెండాను ఆవిష్కరించడం పట్ల మడకశిర ప్రజలు కనువిందు చూసేలా కనపడింది. వైజాగ్ రమేష్ మాట్లాడుతూ అసమానతలు అన్యాయాన్ని ఎలా ప్రతి ఘటించాలి అనే కోణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉద్యమ స్ఫూర్తిని తమ హక్కుల సాధనకై కృషిచేయాలని కొనియాడారు. బుల్లెట్ శంకర మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం భావాలను ముందుకు తీసుకెళ్లి సామాజిక న్యాయాన్ని సాధించడమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించే అసలైన ప్రజాస్వామ్య మని పేర్కొన్నారు. ఈశ్వర్ మాట్లాడుతూ మహనీయుల త్యాగాల వల్లనే దేశ స్వతంత్రం సాధ్యమైందని యువత దేశ నాయకులను ఎప్పటికీ గుర్తుంచుకోవాలని సూచించారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కనుగొన్నప్పుడే తమ దేశానికి వారు అసలైన సేవలు అందించినట్లు అవుతారని యువతను ఉద్దేశించి చెప్పారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో ఉన్నదని మనం సాధించాల్సింది ఉందన్నారు తమకు నచ్చిన రంగాల్లో యువత నైపుణ్యాలు మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విక్టరీ రామ్ రాఘవ ఆటో బాబు వెంకటేష్ ఏడవ మరియు 17వ వార్డు కాలనీవాసులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పాలక మండలికి ఘన సన్మానం



అమరచింత వనపర్తి ప్రతినిధి(జనం రిపోర్టర్ ): మున్సిపల్ బిఆర్ఎస్ పాలక మండలి సభ్యులకు సోమవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు, పట్టణంలోని మాజీ జెడ్పిటిసి హెచ్ బి రాజేందర్ సింగ్ స్వగృహ ఆవరణలో జరిగిన ఈ సమావేశంలో చైర్పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ ఏ రాజు, కౌన్సిలర్లు లక్ష్మి ,లెనిన్, కోఆప్షన్ సభ్యులు షానవాజ్, షాహిన్ బేగం తదితరులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజేందర్ సింగ్, రమేష్ ముదిరాజ్, నరసింహులు గౌడ్, చిన్న బాలరాజు, జయసింహారెడ్డి, అబ్రహం, జింక రవి, తోకలి రమేష్, హోటల్ రాజేష్, వెంకట్ రెడ్డి, హర్ష వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతుపై విద్యుత్ అధికారుల కర్కశం ...

కళ్యాణదుర్గం ఇంచార్జ్ :కళ్యాణదుర్గం మండలం, లక్ష్మీపురం తాండకు చెందిన బాణావత్ లక్ష్మానాయక్ తన యొక్క నాలుగు ఎకరాల పొలంలో మిరప మరియు టమోటా పంట పెట్టి సాగు చేస్తున్నాడు అలాగే రెవెన్యూ రికార్డులు కూడా లక్ష్మ నాయక్ పేరు మీదనే ఉన్నాయి కానీ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సలీం మరియు జూనియర్ లైన్మెన్ ఇద్దరూ వచ్చి పంట ఎండిపోతాదని కనీస మానవతా దృక్పథం కూడా లేకున్నట్టు విద్యుత్ కనెక్షన్ తొలగించి రైతు మీద దాడి కూడా చేశారు అలాగే గిరిజన రైతును కులం పేరుతో దూషించారు. ఈ విషయంపై గిరిజన రైతు కూడా కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్ నందు విద్యుత్ శాఖ ఏఈ సలీం మరియు జూనియర్ లైన్మెన్ ఇద్దరిపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఒక గిరిజన రైతుపై పంట మధ్యలో పాడైపోతాదని దాదాపు మూడు లక్షల నష్టం వస్తుందని కాళ్లు వేళ్ళు పట్టుకున్న కనికరించని విద్యుత్ శాఖ అధికారులపై సస్పెన్షన్ వేటు వేయాలని హరిజన మరియు గిరిజన సంఘాలు, ప్రజలు కోరుకుంటున్నారు.

## ఘనంగా ఎలక్ట్రీషియన్ డే నిర్వహించిన ఎలక్ట్రీషియన్స్

గోకవరం, : గోకవరం యునైటెడ్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బల్బును కనిపెట్టిన థామస్ అల్వా ఎడిషన్ జన్మదిన ఘనంగా నిర్వహించారు దీనికి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి సభ్యులు పాలూరి బోసు బాబు పాల్గొన్నారు హాయ్ అన్న తామస్ అల్వా ఎడిషన్ విగ్రహానికి పూలమాలవేసి జెండా ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచానికే వెలుగును కనుగొన్న థామస్ అల్వా ఎడిషన్ జన్మదిన ప్రతి సంవత్సరం జనవరి 27 తారీఖున ఎలక్ట్రిషన్ డే గా దానిని పరిగణించి జరుపుకోవడం చాలా ఆనందదాయకమైన అన్నారు ప్రాముఖ్యమైనదని దానిని అందరూ సమాజానికి ఉపయోగపడేలాగా కాపాడుకుంటూ సమాజాభివృద్ధికి ఆధిక్యంగా అభివృద్ధికి తోడ్పడేలాగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యవర్గ సభ్యులు మరియు ఎలక్ట్రీషియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్ల నిర్మాణపనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

ఇల్లంతకుంట : ప్రతినిధి)గ్రామాల అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పొత్తూరు, కందికట్కూర్, కిష్టారావుపల్లి, వల్లంపట్ల, అనంతారం, ఇల్లంతకుంట, ముస్కాపేట, సోమారంపేట, అనంతగిరి, దాచారం గ్రామాల్లో రూ.1.86 కోట్ల ఉపాధి హామీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ప్రజల జీవిత ప్రమాణాలను పెంచడమే తన ధ్యేయం అని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పసుల వెంకటి, అంతగిరి వినయ్ కుమార్, వీరేశం, సురేందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, సత్తవ్వ, కరుణాకర్ రెడ్డి, సంబంధిత అధికారులు, ఆయా గ్రామాల ప్రజలుపాల్గొన్నారు.

## ధాన్యం విక్రయించిన సొమ్మును ఇప్పించాలి అని తాసిల్దార్ కు వినతి పత్రం

గోకవరం,(:మండలంలో గంగంపాలెం గ్రామ రైతులు డిసెంబర్ 18వ తారీకు నుండి వారి యొక్క 1200 క్వింటాల కు సంబంధించిన సొమ్మును జనవరి నెల పూర్తవుతుండగా ఇప్పటివరకు డబ్బులు జమ కాలేదని ఆ గ్రామ రైతులు సోమవారం స్థానిక తహసిల్దార్ కు విన్నవించుకుని వినతి పత్రాన్ని అందజేశారు వీరు భూములు తిరుమలయపాలెం రెవెన్యూ పరిధి, కామరాజుపేట రెవెన్యూ పరిధిలో ఉన్నాయని వారు తెలిపారు ఆ ధాన్యం డబ్బులు రాక సార్వాలో చేసిన అప్పులకు వడ్డీ కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని మా డబ్బులు త్వరగా ఇప్పించి మమ్మల్ని ఆదుకోవాలని రైతులందరూ విజ్ఞప్తి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో రైతులు ఏ సూరిబాబు, టి అంబికా, ఎం నాగమణి, టి స్వాతి, తన కాల రాములు, కొత్తపల్లి సత్యనారాయణ, కనిశెట్టి సత్యనారాయణ, ఎల్లపు సత్యనారాయణ, చాకలి వీరబాబు, టి సుమ, పులపర్తి, వీరబాబు సుమారు 20 మంది రైతులు పాల్గొన్నారు

## విద్యతోపాటు నైతిక విలువ నేర్పించడమే ప్రజ్ఞ ప్లే స్కూల్ లక్ష్యం... పిళ్లా విజయ్ కుమార్...

విశాఖపట్నం,: విద్యతోపాటు నైతిక విలువలు నేర్పించడమే ప్రజ్ఞ ప్లే స్కూల్ లక్ష్యమని ప్రజ్ఞ విద్యాసంస్థల అధినేత పిళ్లా విజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం పిల్లలకు సామాజిక సేవపై అవగాహన కల్పించేందుకు స్థానిక హ్యాండ్స్ టు హెల్ప్ వైజాగ్ ఓల్డ్ ఏజ్ హోమ్ లోని పెద్దలకు కావలసిన నిత్యవసర సరుకులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులకు బాల్యం నుండే సామాజిక, నైతిక విలువలపై అవగాహన కల్పించాలని ఇటువంటి కార్యక్రమాల్ని రూపొందించిన మేనేజ్మెంట్ డైరెక్టర్ పిళ్లా కృష్ణ పృద్వితో పాటు ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. హ్యాండ్స్ టు హెల్ప్ సొసైటీ ఫౌండర్ చైర్మన్ చిన్ని వెంకట్ మాట్లాడుతూ ఇటువంటి చక్కని కార్యక్రమంలో తమను కూడా భాగస్వామిని చేసినందుకు అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన డాక్టర్ ఫాజిల్ మాట్లాడుతూ చిన్నారుల చేత ఇలాంటి కార్యక్రమం చేయడం హర్షనియమన్నారు, తమ యువ డాక్టర్ బృందం కూడా త్వరలో ఒక మంచి కార్యక్రమం ద్వారా చిన్నారులకు వైద్య పరంగా సేవలు అందించేందుకు ప్రయత్నిస్తామన్నారు. విశాఖ ఓల్డ్ ఏజ్ హోమ్ లోని పెద్దల ఆశీర్వాదాలు ప్రజ్ఞ స్కూల్ విద్యార్థులకు ఎప్పుడు ఉండాలని కాంక్షించారు.కార్యక్రమంలో వీ డిజిటల్ న్యూస్ బ్యూరో చీఫ్ ఎమ్మెస్సార్ ప్రసాద్, డా" కోన బాబురావు,మహా శ్రీను, బి రాము,కె ధర్మారావు,శంకర్,సంతోష్,పి.గణేష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 5, 6 తేదీలలో జరిగే ఎస్ఎఫ్ఐ 4వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 5, 6 తేదీలలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్

ఎస్ఎఫ్ఐ నాల్గవ మహాసభల కరపత్రాలు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు.

:ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యార్థుల పక్షాన నిలబడుతూ వారి సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని మండలంలోని గురుకుల పాఠశాలకు పక్క భవనం ఏర్పాటు చెయ్యాలి, కేజీబీవీ పాఠశాలకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అన్నారు. %ంఎ% హాస్టల్ కి పక్క భవనం ఏర్పాటు చెయ్యాలి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా మండలం లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధి కొరకు నూతన కర్తవ్యాలు తీర్మానాల రూపొందించుకొని జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి నాలుగవ ఎస్ఎఫ్ఐ మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు. ఇట్టి మహా సభలను జిల్లాలో విద్యార్థులు మేధావులు ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు బట్టి హరికృష్ణ, పున్ని పవన్ కళాశాల విద్యార్థులు అభిషేక్,సన,రుచిత,అక్షయ్,ఉద్ధె శ్రీ, త్రిష, మహేశ్వరి,దివ్య,వర్షిణి, శ్రీపాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డుపైనే కేబుల్ పనులు.. ప్రయాణం సాగేదెలా... అధికారులు స్పందించండి..

కళ్యాణదుర్గం ఇంచార్జ్ : బ్రహ్మసముద్రం మండలంలోని కోనాపురం, సూగేపల్లి, గొంచిరెడ్డిపల్లి గ్రామాల్లో మీదుగా ప్రైవేట్ కేబుల్ పనులు సాగుతున్నాయి. రహదారి పైనే పనులు చేపడుతున్నారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పనులకు సంబంధించిన అనుమతులు లేకుండా జెసిబి యంత్రాలతో పనులు చేపడుతున్నారు. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

## భవిష్యత్తు తరాల మనుగడను కాపాడాలి..వాకాడ గోపి

మెరకముడిదాం(:మండలం గర్భాం గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా రేల్లిటెక్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఇంచార్జి ప్రభాకర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఎస్ ఎం ఎస్ పరిశ్రమ యూనిట్ ఇంచార్జి వాకాడ గోపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన ప్రస్తుత, భవిష్యత్ సమస్త జీవరాశి మనుగడకు మేలు అని తెలిపారు. ప్రస్తుత ప్రపంచంలో కాలుష్య ప్రభావం అధికంగా ఉందని దానిని అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ పర్యావరణం పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎం ఎస్ మేనేజర్ (ఎస్ అండ్ పి ) ఉప్పు శ్రీనివాసరావు, కార్మికులు పాల్గొన్నారు.

## భూదాత కుటుంబాలకు శాశ్వత ఉద్యోగ అవకాశాలు తక్షణమే కల్పించాలి..

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిన్నస్వామి డిమాండ్..

### నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ...

దుంబ్రిగుడ భూదాత కుటుంబాలకు శాశ్వత ఉద్యోగ అవకాశాలు తక్షణమే కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాచిపెంట చిన్నస్వామి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఏకలవ్య పాఠశాల భూదాత కుటుంబాలు 5వ రోజు నిరాహార దీక్ష చేపట్టారు. నిరాహార దీక్షకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాచిపెంట చిన్నస్వామి మాట్లాడుతూ 2015వ సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సుమారు 10 ఎకరాల భూమిని శాశ్వతమైనటువంటి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని డాక్యుమెంట్ చేసుకున్నారని చెప్పారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com